

నేటి దినపత్రిక
# సూర్య
ఉత్తరాంధ్ర
www.suryaa.com
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం
శ్రీకాకుళం

శనివారం
15-3-2025
పేజీలు 14


# కనులు విందుగా డోలోత్సవం

## ఏప్రిల్ 8 న కళ్యాణం

## ఘనంగా సింహాద్రి అప్పన్న పెళ్లి చూపులు







విశాఖపట్నం, మార్చి 14, మేజర్ న్యూస్

సింహాద్రి అప్పన్న కి పెళ్లి కుదిరింది. సోదరుడు వరాహ నరసింహుడి కి తన కుమార్తె శ్రీ మహాలక్ష్మి నిచ్చి వివాహం చేయడానికి పైడితల్లమ్మ వారు అంగీకారం తెలిపారు. విశ్వవసు నామ సంవత్సరం చైత్ర శుద్ధ ఏకాదశి ఏప్రిల్ 8న కళ్యాణం చేయడానికి ముహూర్తాన్ని ఖరారు చేశారు. చైత్ర శుద్ధ పౌర్ణమి తెలుగు సంవత్సరాది ఉగాది మార్చి 30 నాడు పెళ్లి రాట వేడుక జరిపించాలని నిర్ణయించారు .కన్నుల పండుగ డోలోత్సవాన్ని అప్పన్న ఆలయ వార్షికోత్సవాలలో భాగంగా పూర్ణిమ రోజున డోలోత్సవం నిర్వహించడం ఆనవాయితీ... ఈ ఉత్సవాన్ని గ్రామీణులు బొట్టెనడుగు పున్నమిగా వ్యవహరిస్తారు. స్వామి వార్షిక తిరుకల్యాణోత్సవం శుక్రవారం గ్రామదేవత పైడితల్లమ్మ కుమార్తెతో పూర్ణిమ రోజున నిశ్చితార్థం చేసుకుంటాడని

..మిగతా 2లో

# ఆనందాల కేళి హోలీ



## రంగులు చల్లుకుంటూ సందడి
## యువత కేరింతలతో సంబరాలు

(మేజర్ న్యూస్ -విశాఖపట్నం)

విశాఖలో హెూలీ పండగా ఉత్సహంగా జరిగింది. రెయిన్ డ్యాన్స్ లతో హెూరెత్తించారు. శుక్రవారం

..మిగతా 2లో



# మహిళల రక్షణకు ..సరికొత్త ఆయుధం...

## శక్తి టీం తో ఆకతాయిలకు చెక్..! - వాహనాలను ప్రారంభించిన జిల్లా ఎస్పీ



పార్వతీపురం రూరల్ మార్చి 14 (మేజర్ న్యూస్):

మహిళలపై ,చిన్నారులపై జరుగుతున్న దాడులను నియంత్రించేందుకు సరికొత్త ఆయుధం పోలీస్ శాఖలో చేరిందని శక్తి టీములతో రానున్న రోజుల్లో ఆకతాయిల ఆటలను చెక్ పెట్టొచ్చని జిల్లా ఎస్పీ మాధవరెడ్డి అన్నారు. ఐదుగురు సభ్యులతో కూడిన మూడు బృందాలు ఈ శక్తి టీం లో అనునిత్యం విధులు నిర్వహిస్తాయని ఎందుకు సంబంధించి అవసరమైన వాహనాలను శుక్రవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో జెండా

..మిగతా 2లో

## కళ్యాణోత్సవం, చందనోత్సవాలకు

# పక్కా ఏర్పాట్లు

డోలోత్సవంలో పాల్గొన్న భీమిలి ఎమ్మెల్యే గంటా 2 లో





గోవిందా. ఇదేం పనయ్యా.

# నమ్మినోల్ని నట్టేట ముంచేసావయ్యా..!

వైసీపీ నాయకునికి నామినేటెడ్ పదవా?
మాజీ ఎమ్మెల్యే పై భగ్గుమంటున్న టీడీపీ కేడర్ 2 లో






## జోన్ 6 పట్టణ ప్రణాళికలో

# ఆ ఇద్దరూ ఇద్దరే

- వాటాలు పంచుకుంటున్న టి పి బి ఓలు..
- వార్డులు పంచుకుంటూ దోచుకుంటున్న వైనం
- సచివాలయం ప్లానింగ్ సెక్రటరీతో చేతులు కలిపిన టీ పి బి ఓ లు

గాజువాక, మార్చి 14 ,మేజర్ న్యూస్

జీవీఎంసీ గాజువాక జోనల్ కార్యాలయంలో పట్టణ ప్రణాళిక విభాగంలో పనిచేస్తున్న టౌన్ ప్లానింగ్ బిల్డింగ్ ఇన్స్పెక్టర్లు ( టి పి బి ఓ) గా ఉన్న ఇద్దరు వ్యక్తులు గాజువాక నియోజకవర్గం లో ఉన్న అన్ని వార్డులను చెరి సమానంగా పంచుకొని లక్షలాది రూపాయలను వసూలు చేస్తున్నారని విశ్వసనీయ సమాచారం. వార్డు సచివాలయం ప్లానింగ్ అధికారులతో కలిసి బిల్డింగులను తనిఖీ చేయవలసిన బిల్డింగ్ ఇన్స్పెక్టర్లు సచివాలయం ప్లానింగ్ అధికారులతో చేతులు కలిపి భవన నిర్మాణ యజమానుల నుంచి లక్షలాది రూపాయలను వసూలు చేస్తూ తమ జోబిలు నింపుకుంటూ జీవీఎంసీ ఆదాయానికి భారీగా గండి కొడుతున్నారు. వార్డు ప్లానింగ్ సెక్రెటరీ నుంచి పదోన్నతపై ఇటీవలే టౌన్ ప్లానింగ్ బిల్డింగ్ ఇన్స్పెక్టర్లు గా గాజువాక జోన్ 6 కు వచ్చిన ఇద్దరు

..మిగతా 2లో




## మహిళల భద్రతకు భరోసాగా

# 'శక్తి' మొబైల్ యాప్

## విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్,



విజయనగరం క్రైమ్, మార్చి 14, మేజర్ న్యూస్:

మహిళల భద్రతకు ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించిన శక్తి (ఎస్.ఓ.ఎస్) మొబైల్ యాప్ను ప్రతి మహిళ, యువత తన మొబైల్ ఫోనులో డౌన్లోడు చేసుకొని, తప్పనిసరిగా రిజిస్ట్రేషను చేసుకోవాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్మార్చి 14న పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ - మహిళల మొబైల్ ఫోనులో శక్తి యాప్ నిక్షిప్తమై ఉంటే ఆపద సమయాల్లో

..మిగతా 2లో

## జిల్లాలో రైతు బజార్లు, మార్కెట్ కమిటీల

# ఆకస్మిక తనిఖీ

విజయనగరం బ్యూరో, మార్చి 14, మేజర్ న్యూస్:



వ్యవసాయ మార్కెటింగ్ శాఖ సంచాలకులు విజయ సునీత శుక్రవారం విజయనగరం పట్టణంలోని మూడు రైతు బజార్లు మరియు మార్కెట్ కమిటీలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా, మార్కెటింగ్ శాఖ కార్యకలాపాలపై సమీక్ష నిర్వహించి, మార్కెట్లలో వ్యవస్థాపిత సదుపాయాలను పరిశీలించారు. ఈ తనిఖీల్లో భాగంగా, రైతులకు అందుతున్న సౌకర్యాలు, కూరగాయల ధరలు, మార్కెట్ కమిటీల విధానం గురించి

..మిగతా 2లో



# రైతు బజార్లలో రైతులకు వినియోగదారులకు మేలు జరగాలి

## మార్కెటింగ్ కమిషనర్ ఎం. విజయ సునీత

విశాఖపట్నం, మార్చి 14, మేజర్ న్యూస్

రైతులు తాము పండించిన కూరగాయలు, పండ్లకు రైతు బజార్లలో వారికి గిట్టు బాటుధర వచ్చేట్లు, వినియోగ దారులకు అవి సరసమైన

..మిగతా 2లో

### కళ్యాణోత్సవం, చందనోత్సవాలకు

# పక్కా ఏర్పాట్లు



**సింహాచలం, మార్చి 14, మేజర్ న్యూస్ :**

సింహాచలం శ్రీ వరహా నృసింహ స్వామి వారి కళ్యాణోత్సవం, చందనోత్సవ పర్వదినాలు విజయవంతంగా నిర్వహించడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. అసెంబ్లీ సమావేశాల అనంతరం దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డితో కలిసి ఈ పండుగల ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. కళ్యాణోత్సవానికి అంకురార్పణ చేసే డోలోత్సవంలో శుక్రవారం పాల్గొన్న ఆయన స్థానిక మీడియాతో మాట్లాడుతూ పవిత్ర హెూలీ రోజున స్వామి వారిని దర్శించుకోవడం సంతోషంగా ఉందని చెప్పారు. ఏప్రిల్ 8 న జరిగే కళ్యాణోత్సవం, 30 న జరిగే చందనోత్సవం భక్తులకు మధుర స్మృతిగా ఉండేలా అన్ని ఏర్పాట్లు చేస్తామని పేర్కొన్నారు. స్వామి వారి సన్నిధిలో జరిగే అన్ని కార్యక్రమాలు విజయవంతం కావాలని ఆకాక్షించారు. రూ.54 కోట్లతో జరుగుతున్న ప్రసాద్ స్కీం పనులు చందనోత్సవం సమయానికి పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అంతకు ముందు కొండ దిగువున పుష్కరిణీ మండపంలో జరిగిన స్వామివారి డోలోత్సవంలో పాల్గొన్న గంటా శ్రీనివాసరావు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కె.సుబ్బారావు, ఏఈఓ ఎన్. ఆనంద్ కుమార్, ప్రధాన అర్చకుడు గొడవర్తి శ్రీనివాసాచార్యులు, కార్పొరేటర్ పి.వి.నరసింహం, పార్టీ అధ్యక్షుడు పంచదార్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళల రక్షణకు సరికొత్త ఆయుధం...



(మొదటి పేజీ నుంచి)

ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ శక్తి ఏర్పట్ల అవగాహన పెంపొందించాలని రాష్ట్ర ప్రభుత్వాదేశాల మేరకు మహిళలపై జరుగుతున్న దాడుల నియంత్రణే దీని యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు. ప్రతి స్త్రీ ధైర్యంగా ఉండాలని ఈ ఆకతాయి అయినా స్త్రీల పట్ల అగర్వంగా మాట్లాడిన ప్రవర్తించిన తగిన ప్రతిఫలం క్షణాలమైన ఉంటుందని హెచ్చరించారు ప్రతి ఒక్కరికి 112/100 నెంబర్ పై అవగాహన పెంచాలని శక్తి ఆప్ కు వచ్చే ప్రతి ఫోన్ కాల్ కు క్షణాల పైన అక్కడికి శక్తి బృందాలు చేరుకొని అప్రమత్తమై మహిళలపై దాడులు జరగకుండా చూస్తాయన్నారు. జిల్లాలో కొత్తగా ఏర్పాటు చేసిన శక్తి టీమ్లకు అయినా దిశా నిర్దేశం చేశారు.

### జిల్లాలో రైతు బజార్లు, మార్కెట్ కమిటీల

# ఆకస్మిక తనిఖీ

(మొదటి పేజీ నుంచి)

అధికారులతో చర్చించారు. మార్కెట్ ప్రాంతాలలో పరిశుభ్రత, డ్వాక్రా షాపులు, విక్రయించే ఉత్పత్తుల నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ డైరెక్టర్ పి. సుధాకర్, డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస్ కిరణ్, జిల్లా వ్యవసాయ వాణిజ్య మరియు మార్కెటింగ్ అధికారి (డాట్మో) బి. రవి కిరణ్ గార్లతో పాటు మార్కెటింగ్ శాఖ ఇంజనీరింగ్ విభాగం ఎస్.ఈ, ఈ.ఈ, డి.ఈ గార్లు పాల్గొన్నారు.

### మహిళల భద్రతకు భరోసాగా

# 'శక్తి' మొబైల్ యాప్

(మొదటి పేజీ నుంచి)

పోలీసుల సహాయంను సులువుగా రక్షణ పొందవచ్చునన్నారు. ముఖ్యంగా మహిళలు ఒంటరిగా ప్రయాణించే సమయాల్లో శక్తి యాప్ రక్షణగా నిలుస్తుందన్నారు. ఆపద సమయాల్లో సదరు మహిళలు పోలీసులకు సమాచారంను అందించలేని పరిస్థితుల్లో కూడా ఈ మొబైల్ యాప్ పని చేస్తుందన్నారు. అటువంటి సమయాల్లో కేవలం మొబైల్ ఫోనును గాలిలో షేక్ చేసినా, వారున్న లొకేషను, ఆడియో, వీడియో వివరాలు దగ్గరలో ఉన్న పోలీసు స్టేషనుకు చేరుతాయని, తద్వారా పోలీసులు సకాలంలో స్పందించి, కారకులైన వ్యక్తులపై చర్యలు చేపట్టి, వారికి రక్షణగా నిలిచే అవకాశం ఉంటుందన్నారు. కావున, ప్రతీ మహిళ, విద్యార్థిని స్వచ్ఛందంగా తమ మొబైల్ ఫోనులో తప్పనిసరిగా శక్తి యాప్ ను డౌన్లోడు చేసుకొని, రిజిస్ట్రేషను చేసుకోవాలని జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు. మహిళలు, విద్యార్థినులు తాము ఆపదలో ఉన్నామని భావిస్తే యాప్ లోని ఎస్.ఓ.ఎస్. బటన్ ప్రెస్ చేయాలన్నారు. రాత్రి సమయాల్లో మహిళలు నైట్ షెల్టర్లలో వేచి ఉండేందుకు దగ్గరలో ఉన్న నైట్ షెల్టర్ల వివరాలు, మహిళలకు రక్షణగా నిలిచే చట్టాలు, హక్కులు, సమీపంలోని పోలీసు స్టేషన్లు ఫోను నంబర్లు, హెల్ప్ లైను నంబర్లు అందుబాటులో ఉంటాయని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. జిల్లాలో నూతనంగా ఏర్పడిన శక్తి టీమ్స్ జిల్లాలోని ఆర్టీసి కాంప్లెక్సులు, బస్టాపులు, రైల్వే స్టేషన్లు, ముఖ్య కూడళ్ళు, కళాశాలలు సందర్శించి, మహిళలు, విద్యార్థినులకు శక్తి మొబైల్ యాప్ పట్ల విస్తృతంగా అవగాహన కల్పించాలని ఆదేశించామన్నారు. ఈ బృందాలు ఎస్ఐల ఆధ్వర్యంలో మఫ్టీలో వివిధ ప్రాంతాలను సందర్శిస్తూ, మహిళలకు రక్షణగా నిలిచే చట్టాలు, యాప్ పనితీరు పట్ల అవగాహన కల్పిస్తున్నట్లుగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.

### జోన్ 6 పట్టణ ప్రణాళికలో

# ఆ ఇద్దరూ ఇద్దరే

(మొదటి పేజీ నుంచి)

ఇన్స్పెక్టర్లు ప్రభుత్వము ఇచ్చిన జీవోను తమకు అనుకూలంగా మరల్చుకుని లక్షలాది రూపాయలను వసూలు చేస్తున్నారు. పదోన్నతపై వచ్చి ఆరు నెలల గడవకముందే వార్డ్ టౌన్ ప్లానింగ్ సెక్రటరీగా పనిచేసిన అనుభవంతో వార్డులోని ఇంటి యజమానుల దగ్గర నుంచి ఏ విధంగా డబ్బులు రాబట్టాలో క్షుణ్ణంగా తెలుసుకోవడంతో గాజువాక జోనల్ కార్యాలయమునకు వచ్చినప్పటి నుంచే వాటాలు పంచుకుంటున్నారు. ఇంటి నిర్మాణ అనుమతులకు కనీస నియమ నిబంధనలు ఉండాలని జీఓ ఉన్న భవన యజమానులు దగ్గరకు వెళ్లి మా వాటా మాకు పంపించాల్సిందే అని చెప్పడం గమనార్హం. దొంగలు ఊర్లు పంచుకునే విధంగా గాజువాక నియోజకవర్గంలో ఉన్న జీవీఎంసీ పరిధి వార్డులను చెరోసగం పంచుకొని లక్షలాది రూపాయలను దోచేస్తూ జీవీఎంసీ ఆదాయానికి భారీగా గండి పెడుతున్నప్పటికీ అధికారులు ఎవ్వరు కూడా వీరిని ప్రశ్నించకపోవడం విడ్డూరంగా ఉంది. గాజువాక పట్టణ ప్రణాళిక విభాగంలో ఈ ఇద్దరు ఉద్యోగులు భవన నిర్మాణ యజమానులను జీవీఎంసీ కార్యాలయానికి రానివ్వకుండా బయట తమ కార్యకలాపాలు నిర్వహించడం చెప్పుకోదగ్గ విషయం. ఇప్పటికైనా గాజువాక పట్టణ ప్రణాళిక ఏసీపీ, టి పి ఓ, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్, చీఫ్ సిటీ ప్లానర్ ( సీసీపీ), డీసీపీలు గాజువాక పట్టణ ప్రణాళిక విభాగంలో పనిచేస్తున్న బిల్డింగ్ ఇన్స్పెక్టర్లపై మరింత లోతుగా దర్యాప్తు చేస్తే మరిన్ని విషయాలు వెలుగులోకి వస్తాయని పలువురు కోరుతున్నారు.

# రైతు బజార్లలో రైతులకు వినియోగదారులకు మేలు జరగాలి







(మొదటి పేజీ నుంచి)

ధరకు లభించేటట్లు తమ శాఖ అధికారులు చూడాలని వ్యవసాయ మార్కెటింగ్ శాఖ కమిషనర్ ఎం.విజయ సునీత పేర్కొన్నారు. ఆమె తమ శాఖాధికారులతో కలసి నగరంలోని ఎంవీపీ రైతు బజార్ను శుక్రవారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేసారు. నగరంలో పెద్దదైన ఎంవీపీ రైతుబజార్ను అధునాతనంగా తీర్చిదిద్ది రైతులకు గిట్టుబాటు ధర వినియోదాలకు సరసమైన ధర లభించేటట్లు చూడాలని అధికారులను కోరారు. రైతు బజార్లోని రైతుల ఐడెంటిటీ కార్డులను, డ్వాక్రా కౌంటర్లను, వ్యాపార దుకాణాలను ఆమె పరిశీలించారు. రైతులు తీసుకొస్తున్న టమాటాల, డ్వాక్రా షాపుల్లో అమ్ముతున్న ఉల్లిపాయల నాణ్యతను పరిశీలించి వారు అమ్ముతున్న ధరలను అడిగి తెలుసుకున్నారు. రైతులకు బజార్లో లభిస్తున్న సౌకర్యాలు, సమస్యలను వారిని అడిగి తెలుసుకున్నారు. ప్రతి నెలలో మూడవ శనివారం నిర్వహిస్తున్న స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం విధిగా నిర్వహించాలని, అందులో రైతులు, సిబ్బంది విధిగా పాల్గొనాలని తెలిపారు. ధరల బోర్డులపై సూచించిన ధరలకే కూరగాయలు అమ్మాలని రైతు బజార్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ ఆకస్మిక తనిఖీలో అమెతో పాటుగా, ఆ శాఖ జాయింట్ డైరెక్టర్ పి సుధాకర్, డిప్యూటీ డైరెక్టర్ జి శ్రీనివాస్ కిరణ్, అసిస్టెంట్ డైరెక్టర్ షేక్.యాసిన్, రైతు బజార్ ఎస్టేట్ ఆఫీసర్ వరహాలు, సహాయకుడు కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

# నమ్మినోల్ని నెట్టేట ముంచేసావయ్యా..!

**వైసీపీ నాయకునికి నామినేటెడ్ పదవా?**

**మాజీ ఎమ్మెల్యే పై భగ్గుమంటున్న టీడీపీ కేడర్**

**అనకాపల్లి, మార్చి 14, మేజర్ న్యూస్:**

ప్రభుత్వం ఏదైనా పెత్తనం మాత్రం వైసీపీదే. రాష్ట్రంలో చాలాచోట్ల ఈ తంతు నడుస్తున్నట్లే అనకాపల్లి నియోజకవర్గంలో కూడా వైసీపీ శ్రేణులు హాయిగా ఉన్నారంటే అందుకు కారణం ఘనత వహించిన ఈ మాజీ ఎమ్మెల్యే చలవే. ప్రస్తుతం వైసీపీ నాయకుల పనులు ఏవైనా ఈ ప్రభుత్వంలో ఈ మాజీ ఎమ్మెల్యే వారికి చక్కబెడుతున్నారనే విమర్శలు చాలాకాలంగా ఉన్నాయి. ఈయన అనకాపల్లి రాజకీయాలలో అడుగుపెట్టిన నాటి నుండి ఇటువంటి రాజకీయ అక్రమ సంబంధాలు కొనసాగిస్తునే ఉన్నారు. కనుకనే ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ నాయకుని హవా కొనసాగుతూనే ఉటుంది. వైసీపీ నాయకులతో ఈయనకు వ్యాపార సంబంధాలు కూడా ఉన్నాయట. వైసీపీ అధికారంలో ఉన్నపుడు ఈయన సామాజిక వర్గానికి చెందిన నాయకుని సహకారంతో పనులు చక్కదిద్దుకున్నారు. ఇపుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది కనుక సదరు వైసీపీ నాయకుల పనులు ఈ మాజీ ఎమ్మెల్యే చూసుకుంటున్నారు. వైసీపీతో ఈయనది ఎంత పెద్ద బలమైన బంధం అంటే ఒక వైసీపీ నాయకుని కోరిక మేరకు పట్టణంలోని ఒక దేవాలయానికి ఛైర్మన్ గిరి ఆ పార్టీకి కట్టబెట్టేసారు. దీంతో అవాక్కయిన టీడీపీ కేడర్ ఇదేం అన్యాయం అంటూ పార్టీ జిల్లా అధ్యక్షునికి ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. అనకాపల్లిలో జనసేన పార్టీ ఎమ్మెల్యే పదవి దక్కించుకున్ననాటి నుంచి టీడీపీ కేడర్ ను పట్టించుకునే నాథుడు లేడు. ఎందుకంటే టీడీపీ నుంచి ఈయనే చక్రం తిప్పుతూ మిగిలిన నాయకులను ధమ్మీలుగా మార్చేశారనే రూమర్లు కూడా ఉన్నాయి. కనీసం నామినేటెడ్ పదవులైనా దక్కుతాయని చాలామంది సీనియర్ కార్యకర్తలు ఆశగా ఎదురు చూస్తుంటే ఈ మాజీ ఎమ్మెల్యే వైసీపీ నాయకునికి పదవి కట్టబెట్టడం పట్ల టీడీపీ కేడర్ లో ఆగ్రహావేశాలు వ్యక్తం అవుతున్నాయి. గత ఎన్నికల్లో వైసీపీ గెలుపు ప్రచారం చేసిన నాయకునికి ఇపుడు కూటమి ప్రభుత్వ హయాంలో పిలిచి నామినేటెడ్ పదవి ఇవ్వడం మింగుడు పడడం లేదు. ఈయనకు పార్టీ ప్రయోజనాల కంటే వ్యక్తిగత ప్రయోజనాలే ముఖ్యం. ఆది నుంచి పార్టీ తిరోగమనానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్న ఈయనను పక్కన పెట్టాల్సి ఉండగా ఆ పని చేయకుండా అధిష్టానం రాష్ట్ర స్థాయి నామినేటెడ్ పదవి ఇవ్వడంతో పార్టీ కేడర్ దిక్కుతోచక దిక్కులు చూస్తుంది. కేడర్ లో చాలామంది క్రమేణా జనసేన వైపు జారుకుంటుండగా మరి కొందరు వేచి చూస్తున్నారు. ఏమైనా అద్భుతం జరగకుండా ఉంటుందా ? అనకాపల్లిలో నాయకత్వ మార్పు జరుగుతుందనే ఆశతో ద్వితీయ శ్రేణి నాయకులు కూడా రోజులు లెక్కపెట్టుకుంటున్నారు.









# ఆనందాల కేళి హోలీ

(మొదటి పేజీ నుంచి)

పలు వీధుల్లో, కాలనీలో యువత హెూలీ సంబరాలు జరుపుకుంటూ సందడిగా కనిపించారు. యువత జోరు, హుషారుతో నగరం రంగులమయమైంది. ఒకరిపై ఒకరు రంగులు చల్లుతూ వీధుల్లో తిరుగుతూ సందడి చేశారు. చిన్నాపెద్దా తారతమ్యం లేకుండా రంగుల లోకంలో విహరించారు. రెయిన్ డ్యాన్సులు, సముద్ర స్నానాలతో ఉల్లాసంగా గడిపారు. ఒకరికొక్కరూ శుభాకాంక్షలు చెప్పుకున్నారు. భిన్నత్వంలో ఏకత్వాన్ని నిజం చేస్తూ అన్ని వర్గాల ప్రజలు రంగుల్లో మునిగి తేలారు. యువత కేరింతలతో హెూలీ సంబరాలు అంబరాన్నింటాయి.

# కనులు విందుగా డోలోత్సవం



(మొదటి పేజీ నుంచి)

గ్రామీణుల పుక్కిట పురాణం. ఉత్సవాన్ని పురస్కరించుకుని మెట్ల మార్గంలో స్వామిని కొండదిగువకు తీసుకురాగా, సోదరి పైడితల్లమ్మతల్లి ఆలయానికి వెళ్లి ప్రధాన కూడలిలోని పుష్కరిణి మండపంలో ఆలయ పండితులు డోలోత్సవంఘనంగా నిర్వహించారు. ఈ నేపథ్యంలో వరాహ నరసింహుడు ఉదయాన్నే ఆలయంలో సాంప్రదాయ పూజలు వసంతోత్సవం, చుర్ణోత్సవం జరిపించుకొని కొండ దిగవకు వచ్చి పుష్కరణి ఉద్యానవండపంలో డోలోత్సవం జరిపించుకున్నారు. దేవరుల సమేతంగా ఉత్సవమూర్తులను ఉయ్యాలలో ఆశీసులను చేసి అర్చకులు ఆగమ శాస్త్రం ప్రకారం పూజలు చేశారు. అనంతరం రంగులు జల్లుకుని వేడుకగా ఘనంగా నిర్వహించారు స్వామికి వివాహ నిశ్చితార్థాన్ని పురస్కరించుకుని పంచదార పానకాన్ని నివేదించారు. అనంతరం గ్రామంలోని ప్రధాన మూడు మాడవీధుల్లో తిరువీధి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇటువంటి రోజున సింహాద్రినాధుని ఉత్సవంలో పాల్గొనడం చాలా ఆనందకరంగా ఉందని అన్నారు. రాష్ట్ర ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని భగవంతుడు ఆశీస్సులు కోరుకున్నట్లు తెలిపారు . ఆయన వెంట జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యుడు 98 వ వార్డు కార్పొరేటర్ పీవీ నరసింహం, వార్డ్ అధ్యక్షుడు పంచదార శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



# పాలిథిన్ నిషేధించాలి

## -అవగాహన ర్యాలీలో మున్సిపల్ కమిషనర్ బాలాజీ ప్రసాద్



ఆమదాలవలస, మార్చి 14, మేజర్ న్యూస్

స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్రకు ప్రతి ఒక్కరూ సహకరించాలని మున్సిపల్ కమిషనర్ పూజారి బాలాజీ ప్రసాద్ తెలిపారు. ఆమదాలవలస పట్టణంలో పర్యావరణ పరిరక్షణ కోసం శుక్రవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు, పాలిథిన్ కవర్లు పూర్తిగా నిషేధించాలని వ్యాపారులకు సూచించారు. 120 మైక్రాన్ లోపు ఉన్న కవర్లను వినియోగించరాదని ప్రజలకు తెలియజేశారు. గుడ్డ, నార సంచులను ఉపయోగించాలని తెలియజేశారు. ప్రతి ఒక్కరూ పాలిథిన్ నిర్మూలనకు సహకరించి స్వచ్ఛ ఆమదాలవలసకు నాంది పలకాలన్నారు. ఈ అవగాహన ర్యాలీలో శానిటరీ సెక్రటరీలు బమ్మిడి సింహాచలం, పప్పల బాలకృష్ణ పాల్గొన్నారు.

# గ్రామాల్లో సందడిగా హోలీ పండగ



ఆమదాలవలస రూరల్, మార్చి 14, మేజర్ న్యూస్

ఆమదాలవలస మండలంలో వివిధ గ్రామాల్లో హోలీ పండుగను శుక్రవారం సందడిగా జరుపుకున్నారు. చిన్నారులు, పెద్దలు హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ రంగులు జల్లుకున్నారు. దీంతో గ్రామాల్లో సందడి వాతావరణం నెలకొంది. పిల్లలు ఒకరిపై ఒకరు రంగు నీళ్లు వేసుకుంటూ ఆనందంగా గడిపారు. ప్రజలందరూ భేదభావాలు విడిచి, పరస్పర ప్రేమాభిమానాలతో సహజ సిద్ధమైన రంగులతో వసంత కాలానికి నాంది అయిన హోలీ పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకున్నారు. ప్రతి ఒక్కరి జీవితాల్లో ఈ పండుగ సంతోషం నింపాలని ఆకాంక్షించారు. హోలీ పండుగ సందర్భంగా గ్రామాల్లో సందడి వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో చిన్నారులు ఆనందంగా గడిపారు.

# సీతారామస్వామి ఆలయ ప్రతిష్టలో మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం



ఆమదాలవలస రూరల్, మార్చి 14, మేజర్ న్యూస్

ఆమదాలవలస మండలం జీకే వలస గ్రామంలో నాగావళి నది తీరం వద్ద శ్రీ సీతారామ స్వామి ఆలయ ప్రతిష్ఠ మహోత్సవములు శుక్రవారంతో ముగిశాయి. ఆలయ ప్రతిష్ఠా కార్యక్రమంలో మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి నిర్వహించే హోమం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు రాముల వారి చిత్రపటాన్ని మాజీ స్పీకర్ కు బహూకరించారు. గ్రామస్తులంతా కలిసికట్టుగా ఆలయాన్ని నిర్మించడం ఎంతో శుభ పరిణామం అని సీతారాం తెలియజేశారు. భక్తి భావాలను పెంపొందించేందుకు నేటి యువత ముందుకు సాగాలని సూచించారు. భక్తి మార్గంలోనే మనసుకు ప్రశాంతత లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

# మహిళలకు ఉచితంగా టైలరింగ్ శిక్షణ

ఆమదాలవలస, మార్చి 14, మేజర్ న్యూస్



బి.సి మహిళలకు ఆర్థిక చేయూత అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఉచిత టైలరింగ్ శిక్షణ అందించడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ పూజారి బాలాజీ ప్రసాద్ శుక్రవారం ప్రకటనలో తెలియజేశారు. 18 నుంచి 50 సంవత్సరాల వయస్సు గల మహిళలు ఈనెల 22వ తేదీలోగా సంబంధిత వార్డు సచివాలయాలలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. 90 రోజుల శిక్షణ అనంతరం 75 శాతం హాజరు ఉంటే కుట్టు మిషన్ ఉచితంగా సరఫరా చేయబడుతుందన్నారు. తెలుపు రేషన్ కార్డు, రైస్ కార్డు, ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం, ఆదాయ ధ్రువీకరణ పత్రం, పాస్పోర్ట్ సైజ్ ఫోటోలతో సమీప వార్డు సచివాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ అవకాశాన్ని మున్సిపాలిటీ పరిధిలో మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# నేడు ఆమదాలవలస పట్టణంలో ప్రజా దర్బార్

ఆమదాలవలస, మార్చి 14, మేజర్ న్యూస్



ఆమదాలవలస పట్టణ టిడిపి కార్యాలయం వద్ద ఎమ్మెల్యే కూన రవికుమార్ ఆధ్వర్యంలో శనివారం ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే కార్యాలయం నుంచి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉదయం 10 ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో ఉన్న ప్రజలు తన సమస్యలపై నేరుగా దరఖాస్తు రూపంలో అందజేయాలని సూచించారు.

# కొత్తూరు మైదాన ప్రాంతంలో ఏనుగులు తిష్ట.

## -ప్రజలు ఇబ్బందులు పడుతున్న చోద్యం చూస్తున్న ప్రభుత్వం.



కొత్తూరు మార్చి 14(మేజర్ న్యూస్ )

ఒడిశా ఎగువ ప్రాంతాల నుండి వచ్చిన ఏనుగులు గుంపు మైదాన ప్రాంతాల్లో తిష్ట వేసి ప్రజలకు భయ భ్రాంతులకు గురించేస్తున్నాయి.ఇప్పటి వరకు కొండల ప్రాంతాలకు పరిమితమైన ఏనుగులు మైదాన ప్రాంత గ్రామాల లో తిష్ట వేస్తూ నానా విధ్వంశం సృష్టిస్తున్నాయి. గత రెండు రోజుల క్రితం ఒడిశా అడవుల నుండి వచ్చిన ఏనుగులు కొత్తూరు మండలం లోని కడుము హంస గ్రామాల పంట పొలాలు పండ్ల తోటలలో తిష్ట వేసి పంటలు ధ్వంశం చేసాయి. వీటికి భయపడి కడుము, హంస గ్రామాల ప్రజలు భయపడి ఇబ్బందులు లేకుండా చూడాలని పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు దృష్టికి తీసుకొని వెళ్లగా ఆయన ఆదేశాల మేరకు ఎటువంటి నష్టం జరగకుండా చూడాలని పోలీస్, రెవిన్యూ , అటవీ శాఖ అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు అధికారులు ఆయా గ్రామాలు వెళ్లి పరిస్థిని సమీక్షించి ప్రజలను అప్రమత్తత చేశారు. ఈ సంఘటన మరువక ముందే ఏనుగులు గుంపు మైదాన ప్రాంత గ్రామాలైన వసప, కుంటిభద్ర కు చేరుకొన్నాయి. పెసర మినుగులు పంటలు ధ్వంశం చేసాయి. ఏనుగులు గుంపు ను ఇతర ప్రాంతాలకు తరలించాడానికి ప్రజలు భయపడుతున్నారు.ఇదే ఏనుగుల గుంపు జనవరి నెలలో పార్వతీపురం మన్యంజిల్లా భామిని మండల ప్రధాన కేంద్రం లో రైతులు కల్లాల్లో వేసిన ఖరీఫ్ ధాన్యం కుప్పలు ధ్వంశం చేస్తూ లక్షలాది రూపాయలు నష్ట పరిచాయి. అనెలలో భామిని తో సహా పలు గ్రామాల ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా చేసాయి. పూర్వపు శ్రీకాకుళం జిల్లా లో భారీ ఎత్తున ప్రాణ, ఆస్తి నష్టం జరిగిన అధికారులు మాత్రం కంటితుడుపు చర్యలు తప్ప శాశ్వత నివారణ చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్న పాలకుల చెవికెక్కదం లేదన్న విమర్శలు ఉన్నాయి. ప్రభుత్వాలు మారుతున్నప్పుడు ఒకరు మీద ఒకరు రాజకీయ పార్టీలు విమర్శలు చేసుకోవడం తప్ప శాశ్వత చర్యలు తీసుకోవడం లేదు ప్రతిఏడాది లక్షలాది రూపాయలు నష్టం వాటిల్లుతున్న శాశ్వత నివారణ చర్యలు చెప్పడతామని ఆలోచన మాత్రం కలగక పోవడం ప్రజల దురదృష్టమని చెప్పక తప్పదు.

# ఆమదాలవలసలో అంతర్రాష్ట్ర క్రికెట్ బాల్ టోర్నమెంట్

## -ఏప్రిల్ 25 నుంచి మే 25 వరకు



ఆమదాలవలస, మార్చి 14, మేజర్ న్యూస్

ఆమదాలవలస పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో అంతర్రాష్ట్ర క్రికెట్ బాల్ టోర్నమెంట్ ఏప్రిల్ నెల నుంచి నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ మేరకు క్రీడా మైదానాన్ని సిఎంసిసి అధ్యక్షులు తమ్మినేని విద్యాసాగర్ (తంబి), ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ సభ్యులు కే.సుదర్శన్, కిరణ్ అంతా కలిసి శుక్రవారం పరిశీలించారు. క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహనకు సంబంధించి పిచ్ ఏర్పాట్లు తదితర అంశాలను వారు పరిశీలించారు. అలాగే ఏప్రిల్ 25 నుంచి మే 25 వరకు అంతర్రాష్ట్ర క్రికెట్ బాల్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు స్పష్టం చేశారు. ఇతర రాష్ట్రాల నుండి వచ్చే ఆటగాళ్లకు అనువైన ఏర్పాట్ల పైన పరిశీలన చేశారు. ఇందుకు సంబంధించిన అన్ని వివరాలను కమిటీ నిర్ణయించి వెల్లడించనున్నారు. ఈ పరిశీలనలో మెట్ట నాగు, రాధాకృష్ణ (గురు), గంధం వేణు, సనపల మోహన సురేష్, కాట్రు సుధాకర్, నిమ్మగడ్డ శేషు కుమార్, సత్య బాల తదితరులు ఉన్నారు.

# బాధితులకు రక్షణ కల్పించండి ఏఎస్పీకు వినతి



పార్వతిపురం రూరల్ మార్చి 14 ( మేజర్ న్యూస్):

మండలంలోని పెద్ద బండపల్లి దళితుల భూములను ఆక్రమించుకొని దౌర్జన్యానికి పాల్పడుతున్న వారిపై చట్టపరంగా చర్యలు తీసుకొని బాధిత కుటుంబాలకు రక్షణ కల్పించాలని బాధితులు ఉన్నారు. ఎందుకు సంబంధించి రాష్ట్ర కొప్పుల వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ గొట్టాపు వెంకట్ నాయుడు ఆధ్వర్యంలో శుక్రవారం ఎస్పీ అంకిత సురన కలిసి వినతి పత్రం అందజేశారు. అనేక ఏళ్ల నుంచి బాధితుల భూములను కొందరు వ్యక్తులు ఆక్రమించుకొని దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని ఈ సందర్భంగా ఎస్పీ దృష్టికి తీసుకువెళ్లారు. దీనిపై రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగింద ని అలాగే శాంతిభద్రతలకు విభాగం కలక్కుండా తమ ప్రాణాలకు రక్షణ కల్పించాలని బాధితులు కోరారు. ఏది ఏమైనా పెద్ద బండపల్లి, ఎంఆర్ నగరం భూముల వివాదం రోజురోజుకు ఒక్కో కొత్త మలుపు తిరుగుతుంది. ఇటీవల వివాదాలు ఎదుర్కొంటున్న మహిళ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నిర్వహిస్తున్న జనవాణిలో ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే .ఈ నేపథ్యంలో బాధితులు స్థానికంగా పోలీసులను ఫిర్యాదు చేయడం చూస్తుంటే ఈ వ్యవహారం ఎంతవరకు వెళ్తుందో ప్రశ్నార్థకంగా మారింది.

# గిరిజన ఆశ్రమం పాఠశాలలో నీటి కొరత

## -మరమ్మతుకు నోచుకోలేని పైప్ లైన్ -

## అవసరాలకు నీరు లేక విద్యార్థులు ఇక్కట్లు



పార్వతీపురం రూరల్ మార్చి 14 ( మేజర్ న్యూస్):

అది మండల శివారులో గల అత్యంత పెద్ద గిరిజన బాలుర ఉన్నత ఆశ్రమ పాఠశాల. అనేక ప్రాంతాల నుంచి ఇక్కడికి విద్యాబుద్ధుల కోసం విద్యార్థులు డోకి సేల గిరిజన బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాల వచ్చి చదువుతున్నారు. పూర్తిస్థాయిలో పౌష్టికాహారం ,విద్యాబుద్ధులు అందుతున్నప్పటికీ విద్యార్థులు వాడుకునేందుకు సమృద్ధిగా నీరు లేకపోవడం విచారకరం. సంబంధిత అధికారులు ట్యాంకు నిర్మించినప్పటికీ నీరు సరఫరా చేసే పైప్ లైన్లు ఎప్పటికప్పుడు మరమ్మతులకు గురి కావడంతో పూర్తిస్థాయిలో నీరు అందక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కనీసము స్నానానికి, మరుగుదొడ్ల నిర్వహణకు నీరు లేక విద్యార్థులు సమీపంలో గల గడ్డలను ఆశ్రయిస్తున్నారు. ఎప్పటికప్పుడు పైప్ లైన్ లో మరమ్మతులకు గురవుతున్న వార్డెన్ రమేష్ చొరవ తీసుకొని వాటిని బాగు చేస్తున్న శాశ్వత పరిష్కారం చూపడంలో మాత్రం ఆర్డబ్ల్యూఎస్ అధికారులు విఫలమవుతున్నారు. దీంతో ఆశ్రమ పాఠశాలలో ఉన్న రక్షిత మంచినీటి ట్యాంకు దిష్టిబొమ్మల మారింది తప్ప ,విద్యార్థుల అవసరాలు అయితే తీర్చడం లేదని వారి తల్లిదండ్రులు కూడా ఆరోపిస్తున్నారు. వేసవికాలంలో విద్యార్థులు ఉపయోగించుకునేందుకు పూర్తిస్థాయిలో ఆశ్రమ పాఠశాలలో నీరు అందుబాటులో లేకపోవడం విచారకరమని విద్యార్థి సంఘాలు కూడా ఆరోపిస్తున్నాయి. ఇప్పటికైనా ఆర్డబ్ల్యూఎస్ అధికారులు స్పందించి మరమ్మతులకు గురైన పైప్ లైన్లను స్థానంలో నూతన లైన్లు ఏర్పాటు చేసి విద్యార్థుల దాహార్తిని తీర్చాలని కోరుతున్నారు.

# నేడు స్వచ్ఛంధ్రా - స్వర్ణాంధ్ర కార్యక్రమం

## -మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి -స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమ%శీ%లో భాగంగా ప్రతిజ్ఞ -మండల ఆర్ డబ్ల్యూ ఎస్ ఏ ఈ గౌరీ శంకర్రావు....

గరుగుబిల్లి, మార్చి14,మేజర్ న్యూస్:



మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో పరిసరాల పరిశుభ్రత కోసం స్వచ్ఛంద్రా - స్వర్ణాంధ్ర కార్యక్రమంను శనివారం నిర్వహించడం జరుగుతుందని మండల పరిషత్ అభివృద్ధి అధికారిని జి పైడితల్లి, మండల ఆర్ డబ్ల్యూ ఎస్ ఏఈ గోపి గౌరీ శంకర్రావు తెలిపారు. ఈమేరకు శనివారం పరిసరాల పరిశుభ్రత కోసం ప్రతిరోజు కొంత సమయం కేటా యిస్తానని నావంతు కృషిగా స్వచ్ఛ త కార్యక్రమాలు మరియు శ్రమ దానం చేసి పరిశుభ్ర ఆంధ్రప్రదేశ్ సాధించే సంకల్పానికి కట్టుబడి ఉంటానని ప్రతిజ్ఞ చేయించడం జరుగుతుందన్నారు. ప్రజా ప్రతి నిధులు, అధికారులు,సహకారంతో ఈకార్యక్రమమును విజయవంతం చేయడం జరుగుతుందని ఎంపీడీవో పైడితల్లితోపాటు, ఏ ఈ గౌరీ శంక ర్రావులు పేర్కొన్నారు. అదేవిధంగా ప్రభుత్వం రూపొందించిన యాప్ నందు స్వచ్ఛంద్రా కార్యక్రమాల వివరాలను నమోదు చేయడం జరుగుతుందన్నారు.

# చెముడులో ఘనంగా లక్ష్మి సరస్వతి గణపతి పూర్ణ కలశ ప్రతిష్ట కార్యక్రమం





మక్కువ , మార్చి 13, మేజర్ న్యూస్:-

మండలంలో చెముడు గ్రామంలో నూతనంగా నిర్మాణం చేపట్టిన శ్రీ లక్ష్మి సరస్వతి సాహిత వరద గణపతి ఆలయ పూర్ణ కలశ ప్రతిష్ట కార్యక్రమంలో శుక్రవారం నాడు ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమం నిర్వహించేందుకు ముందుగా గురువారం ఉదయం ముహూర్తపు రాట కార్యక్రమం గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. తదుపరి శుక్రవారం నాడు ఉదయం గణపతి పూజ , పుణ్యాహవాచనం , రక్షాబంధనం , పంచగవ్యప్రాశన , అంకురారోపన , యాగశాల ప్రవేశ కార్యక్రమం నిర్వహించారు. వాస్తు , నవగ్రహ , యోగిని , క్షేత్రపాలక సర్వతోబద్ర మండపం ఆవాహన కార్యక్రమం శాస్త్రోత్తంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మధ్యాహ్నం మూడు గంటలకు ప్రతిష్ట చేపట్టనున్న విగ్రహాలను గ్రామంలో భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా ఊరేగింపు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా 15వ తేదీ శనివారం నాడు ఉదయం ఎనిమిది గంటలకు సర్వ దేవతా షోడశోపచారములు , సహస్ర కుంకుమార్చన , పుష్పాదివాసములు , నీరాజన స్వస్తి మంత్రపుష్పములు కార్యక్రమం జరపనున్నట్టు నిర్వాహకులు తెలిపారు. తదుపరి 16వ తేదీ ఆదివారం నాడు దేవతామూర్తులను శుభ్రపరచడంతో పాటు ఉదయం 8 : 52 గంటలకు దేవతామూర్తులను ప్రతిష్ట కార్యక్రమం , దర్ప దర్శనం , గోదర్శనం , కుంభ దర్శనం , తదుపరి ప్రజల దర్శనం జరుగునని నిర్వాహకుల తెలిపారు. తదుపరి ఆలయ ప్రాంగణంలో ఆదివారం నాడు మధ్యాహ్నం మహా అన్నదాన కార్యక్రమం జరపను నట్టు ఈ సందర్భంగా వారు తెలిపారు.

# కార్యదర్శిల మాయాజాలం.

## -అపరిశుభ్రం తాండవిస్తున్న పంచాయితీలు-మూలకు చేరుతున్న షెడ్లు...-కలెక్టర్ ఆశయ సాధనకు తూట్లు...

పార్వతీపురం రూరల్ మార్చి 14 ( మేజర్ న్యూస్):

మండల పరిధిలో గల పంచాయతీలో ఎక్కడ చూసిన అపరిశుభ్రత తాండవిస్తుంది. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన చెత్త నుంచి సంపద సృష్టించే కేంద్రాలు (ఎస్ డబ్ల్యూ పిసి) షెడ్లు నిర్వహణ లేక మూలకు చేరాయి. దీంతో ఆయా పంచాయతీ పరిధిలో గల గ్రామాల్లో సేకరించిన వ్యర్థపదార్థాలు గ్రామ శివారు ప్రాంతాల్లో పెంటకుప్పల్లో దర్శనమిస్తున్నాయి. వీటి నుంచి వెలువడుతున్న దుర్వాసనతో ప్రజలు రోగాల పాలవుతున్నారు. పంచాయతీల్లో పారిశుధ్యం కోసం ప్రభుత్వం మంజూరు చేస్తున్న 15వ ఆర్థిక సంఘం నిధులు ఆయా పంచాయతీ కార్యదర్శులు దుర్వినియోగం చేసి పారిశుద్ధ్యన్ని గాలికి వదిలేసారు అన్న విమర్శలు వినిపిస్తున్నారు. సర్పంచులతో కలిసి కార్యదర్శులు పంచాయతీ నిధులను తప్పుదోవ పట్టించి దుర్వినియోగం చేస్తున్నారన్న ప్రధానారోపణ సర్వత్ర వినిపిస్తుంది. వివరాల్లోకెళ్తే మండలంలో అనేక పంచాయతీల్లో ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో 17 ఎస్ డబ్ల్యూ పిసి షెడ్లను నిర్మించారు. వీటి నిర్వహణ బాధ్యతలను పంచాయతీ కార్యదర్శులకు అప్పగించారు. పంచాయతీ లకు ప్రభుత్వం మంజూరు చేస్తున్న 15వ ఆర్థిక సంఘం నిధులతో ఈ స్టేట్ల మరమ్మత్తులు నిర్వహణ ,తదితర బాధ్యతలు పంచాయతీ కార్యదర్శి తీసుకోవాలి .అయితే అవేవీ చేయకపోవడంతో అనేక షెడ్లు నిరుపయోగంగా మూలకు చేరుతున్నాయి. ప్రధానంగా తాళ్ల బురిడీలో షెడ్లు నిర్వహణ లేక శిథిలావస్థకు చేరుకుంటున్నాయి. మొత్తం 17 షెడ్లకు గాను మొక్కుబడిగా నాలుగైదు షెడ్లే పూర్తిస్థాయిలో పనిచేస్తూ చెత్త నుంచి సంపదను సృష్టిస్తున్నాయి. ఇందులో పెద్ద బండపల్లి, ఎల్ఎన్ పురం, కృష్ణ పల్లి, బాలగుడబా సూడిదాం ఉన్నాయి. తప్ప మిగిలినవన్నీ ఎక్కడ ఉన్నాయో , ఎలా ఉన్నాయో షెడ్ల కోసం ఏర్పాటుచేసిన రేకులు ఉన్నాయో లేక గాలికి ఎగిరిపోయాయో తెలియని పరిస్థితి. అంతేకాకుండా షెడ్లు మూలకు చేరి నిరుపయోగంగా మారుతుండడంతో గ్రామాల్లో సేకరిస్తున్న చెత్తలను సిబ్బంది గ్రామ శివారులో పారబోస్తున్నారు .ముఖ్యంగా వెంకంపేట ,తాళ్లబరిడి, బందరు పి, ఎమ్మార్ నగరం, తదితర ప్రాంతాల్లో పర్యటించి ఈ వ్యర్థాలను చూస్తే పరిస్థితి అర్థం అవుతుంది. ఒకవైపు జిల్లా కలెక్టర్ జిల్లాను పారిశుధ్యంలో అగ్రగామిగా నిలపాలన్న సంకల్పంతో అడుగులేస్తుంటే క్షేత్రస్థాయిలో మాత్రం పంచాయతీ కార్యదర్శులు ఈవోపీఆర్డీల నిర్లక్ష్యం మూలంగా ఆయన సంకల్పానికి తూట్లు పొడుస్తున్నట్లు అవుతుంది. ఈనెల మూడో శనివారం రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్లాస్టిక్ నిర్మూలన పై ప్రజల్లో అవగాహన తీసుకురావాలి. అయితే ఎక్కడ చూసి నా కుప్పలు తిప్పలుగా, దిబ్బలుగా ప్లాస్టిక్ వ్యర్థాలు చెత్తాచెదారాలు పంచాయతీల్లో దర్శనమిస్తున్నాయి. ఇవి ఎక్కడో గ్రామాలకు దూరంగా కాకుండా రోడ్డుకి ఇరువైపులా పెంటకుప్పల్లా కనిపిస్తుంది. నాయకులతో కలిసి పంచాయితీ నిధులను ఏవిధంగా దుర్వినియోగం చేయాలి తప్ప పంచాయతీను అభివృద్ధి పదంలో నడపాలన్న ఆలోచనలో మాత్రం పంచాయతీ కార్యదర్శులు కనిపించడం లేదు .దీనికి తోడు కార్యదర్శులను సక్రమంగా నడిపించాల్సిన ఈఓపిఆర్డి కొరత మండలానికి వేధిస్తుంది. పరివేక్షణ అధికారి లేకపోవడంతో పంచాయతీ కార్యదర్శుల అవినీతి అక్రమాలకు అడ్డు అదుపు లేకుండా పోతుంది. ఎవరు ఎక్కడ ఉంటున్నారు ఏ నిధులను ఏ విధంగా డ్రా చేసి స్వాహా చేస్తున్నారో వారికే తెలియాలి .ఏదేమైనా ఈ విషయంలో ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని పంచాయతీలపై డిపిఓ దృష్టి సారించకపోతే రానున్న రోజుల్లో నిధులు దుర్వినియోగం అవ్వడమే కాకుండా లక్ష్యానికి తూట్లు పొడవడం ఖాయమని పలువురు మేధావులు అభిప్రాయపడుతున్నారు.

## నేడు గరుగుబిల్లిలో వినియోగదారు ల సదస్సు

**-మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్లో సదస్సు -హాజరు కానున్న డి ఈ ఓ డాక్టర్ నల్ల తిరుపతి నాయుడు -వినియోగదారుల ఫోరం అధ్యక్షులు పెంటపాటి సూర్యారావు...**



**గరుగుబిల్లి,మార్చి 14,మేజర్ న్యూస్:**

అంతర్జాతీయ వినియోగ దారుల దినోత్సవం సందర్భంగా శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విని యోగదారుల సదస్సును నిర్వహిం చడం జరుగుతుందని వినియోగ దారుల ఫోరం అధ్యక్షులు పెంటపాటి సూర్యరావు, ప్రధాన కార్యదర్శి మాన్యం రామకృష్ణలు తెలిపారు. ఈమేరకు శుక్రవారం స్థానిక విలేకరు లతో మాట్లాడారు. జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ వినియోగదారుల దినోత్సవం సంద ర్భముగా నిర్వహించనున్న సదస్సు కు పార్వతీపురం మన్యం జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ నల్ల తిరుపతినాయుడు హాజరు కాను న్నారని పేర్కొన్నారు. ఈసదస్సుకు పార్వతీపురం మన్యం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారితోపాటు, జిల్లా తూనికలు మరియు కొలతల శాఖ అధికారులు, జిల్లా శానిటరీ అధి కారులను ఆహ్వానించడం జరిగిం దని వినియోగదారుల ఫోరం అధ్యక్షులు పెంటపాటి సూర్యరావు తెలిపారు. ఈసమావేశంలో విని యోగదారుల ఫోరం ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ పిన్నింటి ఈశ్వరరావు, నల్ల మధుసూదనరావు, శ్రీనువాసరావు, సన్యాసినాయుడు, అమలాపురం తవిటిరాజు, తదితరులు పాల్గొన్నా రు.

## నేటి నుంచి ఒంటిపూట బడులు

**-మండల విద్యాశాఖ అధికారి దత్తి అప్పలనాయుడు వెల్లడి - ఉదయం 7.45 నుండి మధ్యాహ్నం 12:30 వరకు తరగతులు**



**గరుగుబిల్లి,మార్చి14,మేజర్ న్యూస్:**

మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలు మరియు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలకు శనివారం నుంచి ఒంటిపూట బడులు నిర్వహించడం జరుగుతుందని మండల విద్యాశాఖ అధికారి దత్తి అప్పలనాయుడు తెలిపారు. ఈ మేరకు శు క్రవారం స్థానిక విలేకరులతో మాట్లాడారు శనివారం నుంచి ప్రారంభం కానున్న ఒంటిబడులు వచ్చేనెల 23వ తేదీ వరకు కొనసాగుతాయని తెలిపారు ఉదయం 7:45 నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు తరగతిలో తరగతులు నిర్వహించడం జరుగుతుందన్నారు పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు జరిగే పాఠశాలల్లో మధ్యాహ్నం 1:15 నిమిషాల నుంచి ఐదు గంటల వరకు తరగతులు నిర్వహించడం జరుగుతుందని ఎంఈఓ దత్తి అప్పలనాయుడు వెల్లడించారు.

## ఎమ్మెల్యే చొరవతో అర్ధలి రోడ్డుకి మహర్దశ



**పాలకొండ, మేజర్ న్యూస్**

మండలం లో అర్దలి గ్రామ రోడ్డుకు ఎమ్మెల్యే జయకృష్ణ చొరవతో మోక్షం కలిగిందని కూటమి నాయకుడు పొగిరి వెంకటరమణ(పీవీఆర్ ) తెలిపారు. నిర్మాణం పూర్తి అయిన రోడ్డును శుక్రవారం జేఈతో కలిసి గ్రామానికి చెందిన జనసేన, టీడీపీ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా పీవీఆర్ మాట్లాడుతూ అరదలి గ్రామ ప్రజలకు గత 70 సంవత్సరాలు నుంచి సరైన రోడ్డు లేక ప్రజలు నానా అవస్థలు పడ్డారని స్థానిక ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ చొరవ చూపి రోడ్డు మంజూరు చేశారన్నారు. సుమారు కిలోమీటర్ పైగా రోడ్డు పనులకు రూ.80 లక్షలు నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

## పెదగుడబ అక్రమ అరెస్టులను ఖండించిన బిజెపి నాయకులు

**-బాధిత కుటుంబాలకు సానుభూతి తెలిపిన బిజెపి నాయకులు అశోక్, శంకర్రావు, -మండల బిజెపి అధ్యక్షులు పెదిరెడ్డి అశోక్, శంకర్రావు,నర్సింగరావులు**



**గరుగుబిల్లి, మార్చి14, మేజర్ న్యూస్:**

అత్యం మైనింగ్ ప్రైవేట్ కంపెనీ వల్ల పడుతున్న ఇబ్బందులు కారణంగా లారీలను అడ్డుకున్న పెదగుడబ గ్రామానికి చెందిన పలువురిని పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం పట్ల మండల బిజెపి నాయకులు ఖండించారు.ఈ మేరకు పెదగుడబ గ్రామంలో శుక్ర వారం సంబంధిత బాధిత కుటుంబా లను పార్వతీపురం మన్యం జిల్లా బిజెపి అధ్యక్షులు ద్వారపురెడ్డి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు పెద్దిరెడ్డి అశోక్, బిజెపి నాయకులు తుమ్మగుంట శంకర్రావు, తదితర నాయకులు పరామర్శిం చారు. ఈసందర్భంగా మండల బిజెపి అధ్యక్షులు పెదిరెడ్డి అశోక్ మాట్లాడుతూ అత్యం మైనింగ్ కంపెనీ వల్ల పరిసర గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నార న్నారు. భారీ లారీల రాకపోకల కార ణంగా విపరీతమైన దుమ్ము దూలి చెలరేగడంతో ప్రజల ఆరోగ్యాలపై ప్రభావం చూపుతోందని పేర్కొన్నా రు. ఈమేరకు తక్షణమే సంబంధిత అధికారులు పట్టించుకుని ప్రజలకు న్యాయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కలిశెట్టి నరసింగరావు, తదితరులు ఉన్నారు.

## అలా వచ్చి... ఇలా ప్రజలతో మమేకమై...

### -ప్రజా దర్బార్ నిర్వహించిన ఎమ్మెల్యే



**పార్వతీపురం రూరల్ మార్చి 14 (మేజర్ న్యూస్):**

శాసనసభ సమావేశాలకు విరామం దొరకడంతో అలా నియోజకవర్గానికి వచ్చి.. ఇలా ప్రజాదర్బార్ నిర్వహించి ప్రజలతో స్థానిక ఎమ్మెల్యే విజయ్ చంద్ర మమేకమయ్యారు. అసెంబ్లీ సమావేశాల్లో పాల్గొన్న ఆయన అనేకంశాలను సభ సమయాల్లో ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లారు. ఇందులో ప్రధానంగా నూతన జిల్లా ఏర్పడిన కనీసం మౌలిక సదుపాయాలు లేవని అలాగే గత వైసిపి ప్రభుత్వం లో జరిగిన భూ అవినీతి అక్రమాలు తో పాటు నియోజకవర్గానికి మౌలిక సదుపాయాలు కల్పించాలని పారిశ్రామికంగా మన్యం జిల్లాను అభివృద్ధి పరచాలని విద్యాబుద్ధులు మెరుగుపరచాలని తదితర అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటిని శాసనసభ సమావేశంలో ప్రస్తావించారు ఇన్ని అంశాల్లో దృష్టి కేంద్రీకరించి న విద్యావంతుడైన ఎమ్మెల్యే విజయ్ చంద్ర నియోజకవర్గానికి శుక్రవారం వచ్చారు. రావడమే తడువాయి స్థానిక పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి కొంతసేపు సమయం గడిపారు అంతేకాకుండా వారి వారి వ్యక్తిగత సమస్యలను ఎమ్మెల్యేకు వివరించుకునేందుకు వచ్చిన ప్రజలతో మమేకమై ప్రజాదర్బార్ నిర్వహించి వినతి పత్రాలను అందుకున్నారు యువ నాయకుడు కావడంతో నిత్యం పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తూ ప్రజలతో మమేకమవడం ఎంతో హర్షించదగ్గ విషయమని అర్జీదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కుటుంబ సభ్యులతో గడపకుండా పార్టీని గుండెగా ,కార్యకర్తలని ఊపిరిగా భావిస్తూ ఎమ్మెల్యే విజయ్ చంద్ర ముందుకు సాగుతున్నారు.

## జిల్లావ్యాప్తంగా స్వర్ణాంధ్ర... స్వచ్ఛ ఆంధ్ర...జిల్లా కలెక్టర్ ఆదేశాలు

**పార్వతీపురం, మార్చి 14( మేజర్ న్యూస్):**



జిల్లా వ్యాప్తంగా స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని శనివారం పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ తెలిపారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర – స్వచ్ఛ సుందర పార్వతీపురం కార్యక్రమం పై సంబంధ అధికారులతో జిల్లా కలెక్టర్ శు క్రవారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. స్వచ్ఛ సుందర పార్వతిపురం లో భాగంగా ప్రతి గ్రామం స్వచ్ఛతతో ఫరిఢవిల్లాలని అన్నారు. శనివారం నిర్వహించే కార్యక్రమంకు అన్ని చర్యలు చేపట్టాలని ఆయన ఆదేశించారు. పారిశుధ్యం పట్ల ప్రతి గ్రామస్థాయిలో అవగాహన పెంపొందించాలన్నారు.. తడి చెత్త, పొడి చెత్త, అపాయకర సామాగ్రిపై ప్రజలకు తగిన అవగాహన కల్పించి వాటిని వేరువేరుగా అందించే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. సేకరించిన చెత్తను, చెత్త నుండి సంపద తయారు చేసే కేంద్రాలకు తరలించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ శనివారం “ఒకసారి వినియోగించే ప్లాస్టిక్ నిషేధం” నినాదంతో చేపడుతున్నామని కావున ప్లాస్టిక్ వినియోగం లేకుండా ప్రజలకు పలు సూచనలు, సలహాలు అందించాలని చెప్పారు. ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్ధాలు స్పష్టంగా వివరించాలని ఈ సందర్భంగా అధికారులకు సూచించారు. ప్రతి గ్రామం స్వచ్ఛతతో కుడి ఆరోగ్యానికి కేంద్రాలుగా మారాలని ఆయన చెప్పారు. జిల్లాలో 451 గ్రామ పంచాయతీలలో ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించాలని, గ్రామ పంచాయతీ కార్యదర్శులు గ్రామస్థాయిలో కార్యక్రమం పెద్ద ఎత్తున జరుగుటకు అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని అన్నారు. ప్రతి గ్రామంలోనూ మండల, నియోజకవర్గ స్థాయిలో ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని ఆయన సూచించారు. ప్రభుత్వ కార్యాలయాలు సైతం శుభ్రత పాటించాలని, మరుగుదొడ్లను కూడా పరిశుభ్రంగా ఉంచాలని ఆయన చెప్పారు. పార్వతీపురం జిల్లాను స్వచ్ఛ సుందర పార్వతిపురం జిల్లాగా తీర్చిదిద్దుటకు అన్ని ఏర్పాట్లు చేశామని, గ్రీన్ అంబాసిడర్లను నియమించడం జరిగిందని, వారు ఘన ద్రవ వ్యర్థాల నిర్వహణ పట్ల పూర్తి అవగాహన కలిగి ఉన్నారని అన్నారు. మండల స్థాయిలో పరిశుభ్రత పట్ల ఈవోఆర్డీలదే బాధ్యత అని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ఇప్పటికే సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు,ఈవో ఆర్డీలు తదితరులకు శిక్షణ కార్యక్రమాలను నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ చెప్పారు. సాలూరులో జరిగే కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి పాల్గొంటారని వివరించారు

## ఇష్టంతో చదవండి మార్కులు మీవే

**-మండల విద్యాశాఖ అధికారి దత్తి అప్పలనాయుడు వెల్లడి - విద్యార్థులకు పెన్నులు, అట్టలు, పంపిణీ చేసిన -పదవతరగతిలో శతశాతం లక్ష్యంగా ఉపాధ్యాయులు కృషి చేయాలి**



**గరుగుబిల్లి, మార్చి14, మేజర్ న్యూస్:**

ఇష్టంతో చదివితే విషయ అవగాహన సులభంగా వస్తుందని తద్వారా మార్కులు సాధించవచ్చని మండల విద్యా శాఖ అధికారి దత్తి అప్పలనాయుడు అన్నారు. మండల పరిధిలోని రావివలస గ్రామంలోని కె జి బి వి పాఠశాల మరియు జూని యర్ కళాశాలలో పదవతరగతి చదువుతున్న విద్యార్థులకు శుక్ర వారం మండల విద్యాశాఖ అధికారి అప్పలనాయుడు పెన్నులు,అట్టలను పంపిణీ చేశారు.ఈసందర్భంగా ఎం ఈ ఓ అప్పలనాయుడు మాట్లాడు తూ విద్యార్థులు సందేహాలు ఉంటే సంబంధిత ఉపాధ్యాయులను అడిగి వెంటనే నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఈఏడాది మన జిల్లా ప్రథమ స్థానంలో ఉండాలన్న పట్టు దలతో ఉన్నామన్నారు.అదే విధం గా పదవ తరగతి విద్యార్థులు బాగా చదువుకుని జిల్లాకు మంచి పేరు తేవాలని కోరారు

## అటవీహక్కుల చట్టం పరిరక్షణ ఆదివాసీలబాధ్యత.



**కొత్తూరు మార్చి 14(మేజర్ న్యూస్ )**

అటవీ హక్కుల చట్టం ఆది వాసీ గిరిజనులకు ఎంతో ఉపయోగపడుతుందని, దానిని పరిరక్షించు కోవడం ఆదివాసీల బాధ్యతని , వెలుగు స్వచ్ఛంద సేవాసంస్థ డైరక్టర్ బి సంజీవరావు అన్నారు. పాలకొండ రోడ్ లో గల ఆ సంస్థ కార్యాలయం లో జరిగిన అవగాహన సమావేశంలో ఈ విధంగా అన్నారు. 2006 అటవీ హక్కుల చట్టం పై పి ఆర్ ఐ సభ్యులకు శిక్షణ కార్యక్రమం నిర్వ హించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అటవీ హక్కులచట్టం ద్వారా సంక్రమించే వ్యక్తి గత హక్కులు, ఉమ్మడి వనరులు ద్వారా పొందే హక్కులు,అటవీ సంరక్షణ ద్వారా పొందే హక్కులు, వాటి వలన ఉపయోగాలు ,గూర్చి వివరించారు.ఉమ్మడి వనరులు పై పొందే హక్కు మరియు అటవీ సంరక్షణ పై హక్కు పొందడం,ఆదివాసీలపాత్ర గూర్చి తెలియ జేశారు.అడవికి ఆదివాసీలకు గల సంభంధం గూర్చి వివరించారు.పంచాయితీల ద్వారా చేసే 29 కార్యక్రమాలు గూర్చి సభ్యులకు తెలిపారు.అడవులు పునరుద్దరణ, సంరక్షణ వంటి కార్యక్రమాలు ఆదివాసీలు తెలుసు కోవాలన్నారు.అడవులు పునరుద్దరణ కోసం సమావేశానికి హాజరైన ఆదివాసీ గిరిజన సభ్యులు ప్రణాళిక ను రూపొందించారు.భామిని, సీతంపేట మండలాల నుండి45 మంది పి ఆర్ ఐ సభ్యులు శిక్షణ లో పాల్గొన్నారు. రీసోర్స్ పర్సన్లు గా కే దాసు నాయుడు, ఎ చిరంజీవులు , నాగరాజు తదితరులు పాల్గొన్నారు..

## నేడు మండల సర్వసభ్య సమావేశం ఎంపీడీవో ఎస్ రామకృష్ణ

**బాడంగి, మార్చి 14, మేజర్ న్యూస్:**



స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో (నేడు) శనివారం ఎంపీపీ భోగి గౌరీ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశమును నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో ఎస్ రామకృష్ణ అన్నారు ఈ సమావేశమునకు మండలంలోని అందరూ ఎంపీటీసీలు, కో ఆప్షన్ సభ్యులు, గ్రామ పంచాయతీ సర్పంచులు, మండలంలోని వివిధ డిపార్ట్మెంట్లకు చెందిన అధికారులు అందరూ హాజరు అవ్వాలని ఆయన కోరారు అంతేకాకుండా మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ కార్యాలయాలు పరిశుభ్రం చేయాలి అని అదేవిధంగా గ్రామాల లో పరిసరాలను, డ్రైనేజీలను పరిశుభ్రం చేయాలని వాటిపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీలు నిర్వహించాలని ఆయన అన్నారు

## నెల్లిమర్ల నియోజకవర్గంలో మండల అధ్యక్షులు వీరే



**నెల్లిమర్ల, మార్చి 14, మేజర్ న్యూస్:**

నెల్లిమర్ల నియోజకవర్గంలోని నాలుగు మండలాలుతో పాటు నెల్లిమర్ల నగరపంచాయతీ వైసిపి అధ్యక్షులను నియమిస్తూ పార్టీ అధిష్టానం ఉత్తర్వులను జారీచేసింది. నెల్లిమర్ల మండల అధ్యక్షులుగా గదల సన్యాసి నాయుడు, నగరపంచాయతీ అధ్యక్షులుగా చిక్కాల సాంబశివరావు, డెంకాడ మండల అధ్యక్షులుగా పిన్నింటి తమ్మినాయుడు, పూసపాటిరేగ మండల అధ్యక్షులుగా పతివాడ అప్పలనాయుడు, భోగాపురం మండల అధ్యక్షులుగా ఉప్పాడ సూర్యనారాయణ రెడ్డిని నియమిస్తూ పార్టీ అధిష్టానం ఉత్తర్వులు జారీచేసింది. నూతనంగా ఎన్నికైన పార్టీ అధ్యక్షులను పలువురు అభినందించారు.

## పవన్ విజయోత్సవ సభకు తరలిన “ కోట్ల” జనసేన దళం



**పూసపాటిరేగ,మార్చి 14,మేజర్ న్యూస్:**

జన హృదయ నాయకుడు కోట్ల రఘు సారథ్యంలో మండలంలోని కొవ్వాడ పంచాయతీ నుంచి పిఠాపురంలో నిర్వహించే జనసేన ఆవిర్భావ సభకు భారీ కార్ల కాన్వాయ్ జన సంద్రాన్ని తలపించింది.జనసేన నాయకుడు, కొవ్వాడ సర్పంచ్ కోట్ల రఘు ఆధ్వర్యంలో పంచాయతీ నుంచి 12 కార్లలో 300 మందికి పైగా జనాలు తరలి వెళ్లారు.ఈ కార్ల ర్యాలీని సర్పంచ్ కోట్ల రఘు జండా ఊపి లాంచనంగా ప్రారంభించారు.జనసేన అధినేత, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అధికారం చేపట్టాక మొదటి సభ కావడంతో అభిమానంతో భారీ ఎత్తున తరలిరావడం సంతోషంగా ఉందని ఈ సందర్భంగా సర్పంచ్ కోట్ల రఘు పేర్కొన్నారు. ఈ సభకు తరలివస్తున్న జన సైనికులకు రవాణా తో పాటు భోజన సదుపాయాలు కూడా కల్పిస్తున్నట్లు ఈ సందర్భంగా కోట్ల అరకు తెలిపారు

# జనసేన సభకు తరలివెళ్లిన జనసైనికులు

### -ఆలయంలో పూజలు చేసి, కేకు కట్ చేసిన నాయకులు



**నెల్లిమర్ల, మార్చి 14, మేజర్ న్యూస్:**

కాకినాడ జిల్లా పిఠాపురంలో జరిగిన జనసేన పేరు ఆవిర్భావ సభకు నెల్లిమర్ల నగర పంచాయతీ నుంచి అధిక సంఖ్యలో జనసైనికులు తరలివెళ్లారు. నగర పంచాయతీ చైర్ పర్సన్ బంగారు సరోజిని, విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ జానా ప్రసాద్, ప్రముఖ న్యాయవాది అప్పికొండ రవికుమార్, రవ్వా నాని, మజ్జి రాంబాబు తదితరులు ముందుగా స్థానిక ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే కేకు కట్ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. అనంతరం వాహనాల్లో పిఠాపురం బయలుదేరి వెళ్లారు. కార్యక్రమంలో నాయకులు నల్లి చంద్రశేఖర్, పాండ్రంకి సత్యనారాయణ, నక్కాన వెంకటరావు, మద్దిల అప్పన్న, ఎంఎం నాయుడు, వంగా కన్నారావు, కాళ్ళ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్ లో డ్రోన్లు కీలకపాత్ర



**నెల్లిమర్ల, మార్చి 14, మేజర్ న్యూస్:**

భవిష్యత్ లో డ్రోన్లు కీలకపాత్ర పోషించనున్నాయని ముఖ్య అతిధిగా పాల్గొన్న ప్రొఫెసర్ అనీల్ కుమార్ అన్నారు. కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం, సెంచూరియన్ విశ్వవిద్యాలయం సంయుక్తంగా కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయంలో నిర్వహిస్తొన్న వింగ్స్ ఆఫ్ ఇన్నోవేషన్: ఎంపవరింగ్ స్కిల్స్ త్రో డ్రోన్ టెక్నాలజీ అనే వర్క్ షాపు ముగింపు సమావేశం గురువారం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ రిమోట్ పైలట్ ట్రైనింగ్ ఆర్గనైజేషన్ (ఆర్పీటీవో)లో ఉపాధి అవకాశాల గురించి వివరించారు. చీఫ్ పాట్రన్ గా పాల్గొన్న కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ టి. శ్రీనివాసన్ మాట్లాడుతూ రానున్న కాలంలో డ్రోన్లు ఏయే రంగాలలో ఉపయోగించడానికి అవకాశం ఉందో వివరించారు. గిరిజన ప్రాంతాలలో నేలల స్వభావం, నీటి వనరుల లభ్యత, ఆరోగ్య సేవలు అందించడంలో డ్రోన్లు కీలకపాత్ర పోషించనున్నాయని అన్నారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ శరత్ చంద్రబాబు, డాక్టర్ బొంతు కోటయ్య తదితరులు ప్రసంగించారు. అనంతరం సెంచూరియన్ విశ్వవిద్యాలయంలో సూపర్ బీ ఏరోనాటిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో తయారు చేస్తొన్న డ్రోన్ల తయారీ, పరిశోధన, డ్రోన్ల ప్రయోగం తదితర వాటిని తిలకించారు. ఈ కార్యక్రమానికి కో ఆర్డినేటర్లుగా డాక్టర్ కె.లత, డాక్టర్ ప్రేమ చట్టర్జీ, డాక్టర్ ఎన్.వి.ఎస్.సూర్యనారాయణతోపాటు డాక్టర్ ఎం.జి.నాయుడు, డాక్టర్ బి.వెంకటేశ్వర్లు, డాక్టర్ కె.దివ్య, డాక్టర్ ఎం.ప్రసాద్, వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.

# అంబరాన్ని అంటిన హెూలీ సంబరాలు



**లక్కవరపుకోట మార్చి 14 మేజర్ న్యూస్:**

మండలం లోని శుక్రవారం జరిగిన హెూలీ సంబరాలు అంబరాన్ని అంటాయి ప్రతీ గ్రామం లోను ప్రతీ వీధిలోనూ పిల్లలు పెద్దలు ఈ హెూలీ పండగలో పాల్గొని ఒకరి పై ఒకరు రక రకాల రంగులు చల్లుకుంటూ అటూ ఇటూ పరుగులు తీస్తూ సందడి చేశారు వసంత ఋతువు ఆరాంబాన్ని చూసిస్తూ ఈ హెూలీ పండగ జరుపుకుంటారు ఈ పండగ భారత దేశం లోని ఈశాన్య ఉత్తర భారతదేశం లోని అన్ని రాష్ట్రాలలో నే కాకుండా నేపాల్ బంగ్లా దేశ్ లలో అలాగే ప్రవాస భారతీయులు కూడ ఈ హెూలీ పండగను జరుపుకుంటారు హెూలీ అంటే అగ్ని లేదా అగ్ని తో పునీత మైనధీ అని హెూలీని హెూళికా పౌర్ణమి అని కూడా అంటారు పాల్గుణ మాసం లో పౌర్ణమి రోజున వచ్చే ఈ పండుగను హెూలీ లేదా కాముని పున్నమి డోలికోత్సవము అని కూడా పిలుస్తారు హిరణ్య కశిపుని కొడుకు ప్రహ్లాదుడిని హెూలికా అనే రాక్షసిని విష్ణువు తన మాయతో అంతం చేసిన సందర్బంగా హెూలీ ని జరుపుకుంటారు

# నాంది ఫౌండేషన్ ద్వారా 94 కిట్స్ పంపిణీ



**లక్కవరపుకోట మార్చి 14 మేజర్ న్యూస్:**

మండలంలోని జడ్పీ వున్నత పాఠశాల లో నాంది ఫౌండేషన్ (చిన్నమొగ్గ) కార్యక్రమంలో భాగంగా వారు 94 మంది విద్యార్థినీలకి 94 కిట్స్ అందజేశారు . ఈ కిట్ లో ఒక జత షుడస్ ,పెన్స్, బుక్ ,వాటర్ బాటిల్ మరియు శానిటరీ నాప్కిన్స్ కలిగి బ్యాగ్ లో ఉన్నాయి. గర్ల్స్ పేరెంట్స్ సమక్షంలోవీటిని గురువారం నాంది స్కిల్ అసోసియేట్ %జు%. సంతోషి, ఇన్చార్జి %ఎవీ% రంబ వెంకటరమణ అందజేశారు ఈ సందర్బంగా విద్యార్దీనీల తల్లిదండ్రులు నాంది ఫౌండేషన్ సభ్యులు , పీ డి రవికుమార్ టీచర్లు పాల్గొన్నారు.

# చురుగ్గా పి4 సర్వే

**రామభద్రపురం మేజర్ న్యూస్**



మండలంలో పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ వాటర్ ఫిల్ సర్వే చురుగ్గా అవుతుందని అట్టడుగు పేదలను గుర్తించి వారిని ఆర్థికంగా బొలో పతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఈ సర్వే నిర్వహిస్తుందని సర్వే సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి వారికి సంబంధించిన పూర్తి సమాచారం తెలుసుకుని పొందుపరుస్తున్నారు పి ఫోర్ సర్వేలో అన్ని పంచాయతీలు ఇప్పటి వరకు 80శాతం సర్వే జరిగింది ఈనెల 18వ తేదీలోగా ఈ పి4 పూర్తి చేయాలని అధికారుల లక్ష్యంగా పెట్టుకున్నారు ఈ మేరకు సోంపురం గ్రామంలో శుక్రవారం ఏఎన్ ఎం బంటు జానకి సర్వే నిర్వహించారు

# అందరికీ ఉపాధి పనులు కల్పించాలి.

## -గిట్టుబాటు కూలీ కల్పించాలి



**మెంటాడ,మార్చి14,మేజర్ న్యూస్ :-**

ఉపాధి పని అందరికీ కల్పించకపోవడంతో వలసలు పోతున్నారు. పనులు చేస్తున్న వేతనదారులకు గిట్టుబాటు కూలీ రాక నానా ఇబ్బందులు పడుతున్నారు. ఒకపక్క మండుటెండ, మరోపక్క భూమి పదునులేక చంపావతి నదిలో నీటిని తడుపుకుంటూ పనులు చేసినప్పటికీ కూలీలకు గిట్టుబాటు కాక నానా ఇబ్బందులుఎదుర్కొనవలసి వస్తుందని మెంటాడలో శుక్రవారం జరిగిన ప్రజాచైతన్యయాత్ర సిపిఎం మండలపార్టీ కార్యదర్శి రాకోటి రాములు వద్ద దళితులు, ఉపాధి కూలీలు మొరపెట్టుకున్నారు.అలాగే డిపట్టాదారులకుభూధార్ లో నమోదు అయ్యేవిధంగా చర్యలు చేపట్టాలని, జగనన్న కొలనీకి రోడ్డు సౌకర్యంకల్పించాలని, గ్రీన్ ఫీల్డ్ రోడ్డులో భూములు కోల్పోయిన 20మందిపేద రైతులకు 30శాతంనష్టపరిహారంచెల్లించాలని,అలాగే 160మంది డిపట్టాదారులకు,కౌలురైతులకు భూధార్ వర్తించేవిధంగాచర్యలు చేపట్టాలని జట్లయ్య,పైడిరాజులు డిమాండ్ చేశారు.పై సమస్యలు పరిష్కరించని యెడల ఈ నెల 17వతేదిన విజయ నగరం కలెక్టరేటు వద్దధర్నా చేయ నున్నట్లు, ధరఖాస్తులు పట్టుకొనిధర్నాకు హజరయ్యి విజయ వంతం చేయాలని రాములు కోరారు.

# వేసవి కాలంలో అగ్ని ప్రమాదాలతో అప్రమత్తంగా ఉండాలి

## -ఫైర్ ఆఫీసర్ రామసూర్యారావు



**రామభద్రపురం మేజర్ న్యూస్**

వేసవి కాలంలో అగ్ని ప్రమాదాలు ఎక్కువగా జరిగే అవకాశం ఉందని, వీటిపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బాడంగి ఫైర్ ఆఫీసర్ ఈ.రావ సూర్యారావు తెలిపారు. మండల కేంద్రంలో శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ముఖ్యంగా ఈ వేసవి కాలంలో గడ్డివాముల చుట్టూ, ఎండిన తోటల్లో గాజాపెంకులు ఉం చరాదని సూచించారు. అలాగే విద్యుత్ వైర్ల కింద గడ్డి కుప్పలు వేయరాదని, గడ్డి తీసుకొని వెళుతున్న ట్రాక్టర్లు, లారీలపై తప్పనిసరిగా టార్పన్లు కప్పాలని తెలిపారు. అలాగే కమ్మ ఇం టిలో ఉంటున్నవారు ఒత్తి దీపాలు పెట్టి వెళ్లిపోవడం వలన ఇంటిలో ఉన్న ఎలకల ద్వారా దీపాలు కమ్మ ఇంటిపైకి అంటుకుని అగ్ని ప్రమాదం జరిగే అవకాశం ఉందన్నారు. అలాగే కట్టె పోటు ్యలు వినియోగించేవారు. బొగ్గులను పూర్తిగా ఆర్పివేసిన తరువాత పెంటలో పొయ్యాలన్నారు. ఇళ్ల నిర్మాణంలో ఐఎస్ఐ నాణ్యమైన వైరింగ్ లేకపోతే షార్టుర్యూట్ వలన కూడా అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాలు, ఆసుపత్రులలో డ్రెకె మికల్ పౌడర్, సీవోటు తప్పనిసరిగా అందుబాటులో ఉండాలన్నారు. ఒక వేళ విద్యుత్ షార్ట్ షర్యూట్ జరిగితే కరెంటు మెయిన్ ఆపు చేయాలని తెలిపారు. ఇటువంటి జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా అగ్ని ప్రమాదాలు నివారించవచ్చునని ఆయన తెలిపారు. వీటిపై ఇప్పటికే పలు సంస్థలద్వారా అవగాహనా సదస్సులు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ సమావేశంలో అగ్నిమాపక దళ హెూంగార్డు సిద్ధాబత్తుల రవికుమార్ కూడా పాలుగున్నారు

# మీసాల కి వరించిన వైసీపీ మండల అధ్యక్షుడి పీఠం



**చీపురుపల్లి మార్చి 14 మేజర్ న్యూస్:**

చీపురుపల్లి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడి పీఠం మాజీ జెడ్పీటీసీ మీసాల వరహాల నాయుడుని వరించింది. ఆ పార్టీ అధిష్టానం శుక్రవారం వరహాల నాయుడు పేరుని ప్రకటించింది. సంస్థాగతంగా పార్టీ బలోపేతం చేయడానికి వైయస్ జగన్ నూతన నియమకాలకు శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా చీపురుపల్లి వైసీపీ మండల అధ్యక్షునిగా మీసాల వరహాలనాయుడుని అధిష్టానం నియమించింది. అసెంబ్లీ ఎన్నికల ముందే టీడీపీ నుంచి మీసాల వరహాలనాయుడు వైసీపీలో చేరిన విషయం తెలిసిందే.ఈ సందర్భంగా స్థానిక పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆయన్ని పార్టీ సీనియర్ నాయకులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ నాయకులు ఇప్పిలి అనంతం, వలిరెడ్డి శ్రీనివాస నాయుడు, నియోజకవర్గ యువజన విభాగ అధ్యక్షులు బెల్లాన వంశీ కృష్ణ, దన్నాన జనార్ధన, పతివాడ రాజారావు, రేవల్ల సత్తిబాబు, పార్టీ నాయకులు గవిడి సురేష్, అడ్డురి కృష్ణ, రౌతు పైడిరాజు, కంచుపల్లి అశోక్, పనస వెంకట్, పాండ్రంకి వాసు, కందుల కృష్ణ, కర్రోతు ప్రసాద్, పతివాడ అఖిల్, రొబ్బి చిన్ని, గణేష్, ప్రభాత్ కుమార్, వెంకీ, నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# బ్రిడ్జ్ నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

## - నాణ్యతాప్రమాణలపై ప్రత్యేక దృష్టి సారించండి.:శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి.

**పోలాకి, మార్చి 14 మేజర్ న్యూస్ :**



వనిత మండలంలో నిర్మాణంలో ఉన్న బ్రిడ్జి పనులు వేగవంతం చేసి సకాలంలో పూర్తి చేయాలని నరసన్నపేట శాసనసభ్యులు బగ్గు రమణ మూర్తి అన్నారు.నరసన్నపేట శాసనసభ్యులు బగ్గు రమణ మూర్తి శుక్రవారం తన పర్యటన లో భాగంగా నరసన్నపేట నియోజకవర్గం , పోలాకి మండలంలో నిర్మాణంలో ఉన్న వనితమండలం బ్రిడ్జి నేటి వరకు జరిగిన పనులను రోడ్లు భవనాల శాఖ రాష్ట్ర ఇంజనీర్ ఇన్ ఛీఫ్ నయీముల్లా , జిల్లా సూపరింటెండెంట్ ఇంజనీర్ లతో కలిసి పరిశీలించి అనంతరం శాసనసభ్యులు మాట్లాడుతూ పనులు నిర్దేశిత సమయంలో పూర్తి చేసేలా ప్రణాళికలు రూపొందించుకోవాలని అలాగే నాణ్యతా ప్రమాణాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.

# సీఎం చంద్రబాబు పేదల పక్షపాతి.

### -ఆపదలో ఉన్నవారికి చేదోడుగా నిలవడమే ఆయన లక్ష్యం.-సీఎంఆర్ఎఫ్ నిధులతో ఎంతో మందికి మేలు.-పలాస నియోజకవర్గ శాసనసభ్యులు గౌతు శిరీష.



**పలాస,మార్చి 13,మేజర్ న్యూస్.**

రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేదల పక్షపాతి అని,ఆపదలో ఉన్నవారికి చేదోడుగా నిలవడమే ఆయన లక్ష్యం అని, సీఎంఆర్ఎఫ్ నిధులు ఎంతో మందికి మేలు చేస్తాయని,అదే కూటమి యొక్క నిబద్ధతకు నిదర్శనమని పలాస నియోజకవర్గ శాసనసభ్యులు గౌతు శిరీష పేర్కొన్నారు.పలాస లో గల ఎమ్మెల్యే కార్యాలయం ఆవరణలో శుక్రవారం నియోజకవర్గ పరిధిలో ఉన్న 5 గురు లబ్ధిదారులకు 9 లక్షల 72 వేల విలువగల సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందచేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గౌతు శిరీష మాట్లాడుతూ మెరుగైన వైద్య అవసరాలకు పేదరికం అడ్డు కాకూడదన్న ఆశయంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సీఎంఆర్ఎఫ్ నిధుల ద్వారా వేలాది కుటుంబాలను ఆదుకుంటున్నారన్నారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణే కూటమి ప్రభుత్వ తొలి ప్రాధాన్యత అన్నారు.అనారోగ్యం బారిన పడి,ఆర్థికంగా చితికి పోయి,కష్టాలలో ఉన్న కుటుంబాలకు సిఎంఆర్ఎఫ్ సహాయం కొండంత అండగా నిలుస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చినప్పటి నుంచి పలాస నియోజకవర్గంలో ఇప్పటి వరకు మొత్తం 8 మందికి గాను 15లక్షల 59 వేలు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు యిచ్చి ఆదుకున్నారన్నారు.ఈ కార్యక్రమంలో మండల మరియు మున్సిపాలిటీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# పిఠాపురంలో జనసేన ఆవిర్భావ సభకు సుందరపు ఆధ్వర్యంలో - 2000 బైకులతో జన సైనికుల భారీ ర్యాలీ



**మునగపాక మార్చి 14 మేజర్ న్యూస్**

జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం పిఠాపురంలో జరుగు భారీ వేడుకలకు ఎలమంచిలి నియోజకవర్గం నుంచి స్థానిక శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్, ఉత్తరాంధ్ర జనసేన పార్టీ కన్వీనర్, ఎమ్మెల్యే సోదరుడు సుందరపు సతీష్ కుమార్ ఆధ్వర్యంలో సుమారు 2000 బైకులతో జన సైనికులు భారీ ర్యాలీతో ఊరేగింపుగా థాంక్యూ ఫర్ మోడీ, జై పవన్, జై జనసేన అనే నినాదాలతో మండుటెండను లెక్కచేయకుండా జనసైనికులు భారీగా తరలి వెళ్లారు, మునగపాక నుంచి అచ్యుతాపురం , రాంబిల్లి, వెంకటాపురం ఎలమంచిలి మీదుగా పిఠాపురం వీర మహిళలు, అభిమానులు, బస్సులలో, కార్లలో, భారీగా తరలి వెళ్లారు, ఈ కార్యక్రమంలో మండల జనసేన పార్టీ అధ్యక్షులు టెక్కలి పరశురాం, మాజీ ఎంపీటీసీ పాలపిని సత్యనారాయణ,ప్రధాన కార్యదర్శి కాళ్ళ చంద్రమోహన్, కోర్ కమిటీ సభ్యులు, కర్రి వాసు, మొల్లేటి ఆనంద్, పల్లె నర్సాంగరావు, ఎల్లపు సంతోష్,ఆడారి శ్రీకాంత్, కొయిలాడ గంగాధర్, జనసేన వీర మహిళ కుర్రు సరోజినీ, తదితరులు పాల్గొన్నారు

# నేడుమునగపాకలో రామాలయం ప్రారంభం



**మునగపాక మార్చి 14 మేజర్ న్యూస్**

మండల కేంద్రమైన మునగపాక అంబేద్కర్ కాలనీలో శ్రీశ్రీశ్రీ వినాయక %డ%సీతారామలక్ష్మణ %డ% ఆంజనేయ %డ% సాయినాథ ఉత్సవ విగ్రహాలు ఊరేగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి అనకాపల్లి జిల్లా మాజీ అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్ సుభాషిని దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు, శుక్రవారం స్వామివార విగ్రహ ప్రతిమలను గ్రామ పురవీధుల్లో భక్తి శ్రద్దలతో,అన్నమయ్య సంకీర్తనలతో, భజనలతో ఊరేగించారు, 15వ తేదీ శనివారం ఆలయ ప్రారంభోత్సవం మరియు మధ్యాహ్నం భారీ అన్న సమారాధన సాయంత్రం పలు సాంస్కృతి కార్యక్రమం ఏర్పాటు చేసినట్లుఉత్సవ ప్రతినిధులు తెలిపారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ దిమ్మల అప్పారావు, డొక్కా నాగభూషణం,దిమ్మల నూకరాజు, కోనపల్లి రామ మోహన్ రావు,పిల్లి అప్పారావు,గణేష్,శివ,మహేష్, వినోద్, తదితరులు పాల్గొన్నారు

# వై ఎం సి ఏ ఆధ్వర్యంలో హెూలీ వేడుకలు..



**నరసన్నపేట మార్చి 14 మేజర్ న్యూస్:**

నరసన్నపేట కళాశాల మైదానంలో వైఎంసిఏ ఆధ్వర్యంలో ఘనంగా హెూలీ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడకు చేరిన వారంతా ఉత్సాహంగా ఉల్లాసంగా ఒకరిపై ఒకరు రంగులు జల్లుకుంటూ ఆనందంగా కేరింతలు కొట్టారు. రంగుల పండుగ వేడుకలలో పాల్గొన్న వైఎంసిఏ కార్యదర్శి గొద్దు చిట్టిబాబు క్రీడాకారులతో వసంత ఆగమన వేడుకలను ఆస్వాదించారు. కలల భరితమైన జీవితంలో కష్టసుఖాలకు కృంగిపోకుండా పొంగిపోకుండా అనుకున్న లక్ష్యాలను సాధించేందుకు నిరంతర శ్రమ కార్యదీక్ష నమ్మకాలతో ముందుకు సాగాలని, మానవ జీవితం రంగులు మయంగా తీర్చిదిద్దుకోవాలని ఈ సందర్భంగా చిట్టిబాబు అన్నారు. పెద్ద సంఖ్యలో క్రీడాకారులు క్రికెట్ కోచ్ శ్రీనివాస్ పాల్గొన్నారు

## ఘనంగా కశింకోటలో జనసేన పార్టీ 12 వ వార్షికోత్సవం



కశింకోట, మార్చి 14 మేజర్ న్యూస్

జనసేన అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు కశింకోటలో శుక్రవారం జనసేన పార్టీ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిపారు. పార్టీ జెండాను కశింకోట మండల జనసేన పార్టీ మండల అధ్యక్షులు బుదిరెడ్డి చిన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి పావాడ కామరాజు, దాడి నాగరాజు చేతుల మీదకు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జనసేన పార్టీ స్థాపించి నేటికీ 12 సంవత్సరాలు అవుతున్న కౌలు రైతులకు పవన్ కళ్యాణ్ సొంత నిధులతో ఆర్థిక సాయం చేసిన ఘనత దక్కింది అన్నారు. అలాగే కామరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో రాబోయే రోజుల్లో జనసేన పార్టీ అధికారంలోకి రావాలని ముఖ్యమంత్రిగా పవన్ కళ్యాణ్ చూడాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు. మనమంతా రాబోయే నాలుగు సంవత్సరాలు ఎన్నికల్లో సైనికులుగా పనిచేసే పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి చేయడమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పనిచేయాలన్నారు. దాడి నాగరాజు మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే కొణతల రామకృష్ణ, రాంకీ నియోజవర్గం అభివృద్ధికి నిధులు తీసుకొచ్చి కనకమహలక్ష్మి రోడ్డు పడమటమ్మ గుడి నుండి హైవే రోడ్డు వరకు సిసి రోడ్డు నియోజకవర్గ అభివృద్ధికి చేస్తున్నారని అన్నారు. పిఠాపురం లో జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవానికి అధిక సంఖ్యలో జనసేన నాయకులు తరలి వెళ్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్తడ రామరాజు, బొడ్డేడ బాలాజీ గొంతిన అప్పాజీ ,బుదిరెడ్డి మోహన్, బొబ్బరి పవన్, నాయుడు సంతోష్ గుంటూరు సాకేత్ జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బాలీవుడ్ నటులు మిథున్ చక్రవర్తి, మూన్ మూన్ సేన్ లకు ఎఫ్ టీ పీ సి ఇండియా సిటిజెన్ ఫోర్స్ జాతీయ పురస్కారాలు

### -వెల్లడించిన సంస్థ చైర్మన్ పి రమేష్ బాబు




మాధవ ధార మేజర్ న్యూస్ :-

బాలీవుడ్ నటులు మిథున్ చక్రవర్తి, మూన్ మూన్ సేన్ లకు జాతీయ సాఫల్యతా పురస్కారాలను అందజేయనున్నట్టు ఏపీ టీపీసీ ఇండియా సిటిజెన్ ఫోర్స్ సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ పి రమేష్ బాబు వెల్లడించారు. ఈ మేరకు శుక్రవారం దసపల్లా ఎగ్జిక్యూటివ్ కోర్టులో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ సాంకేతిక, సామాజిక, సేవా, సినీ- సాంస్కృతిక రంగాలలో విశిష్ట సేవలను అందించిన దిగ్గజాలకు ఎఫ్ టీపీసి ఇండియా-సిటిజెన్ ఫోర్స్ నేషనల్ ఎక్సలెన్సీ, సిటిజెన్ ఫోర్స్ లారెట్ అవార్డ్ లను అందించనున్నామన్నారు. ఈ జాతీయ పురస్కారాలకు విశాఖ వేదిక కానుందని, సిరిపురం జంక్షన్ లోని విఎంఆర్డిఏ చిల్డ్రన్ ఎరీనాలో శనివారం సాయంత్రం 6 గంటల నుండి ప్రారంభమవుతుందని తెలిపారు. ఈ అవార్డ్స్ వేడుకను ఫిల్మ్ అండ్ టెలివిజన్ ప్రమోషన్ కౌన్సిల్ అఫ్ ఇండియా సహకారంతో సిటిజెన్ ఫోర్స్ ఫౌండేషన్ సంస్థ నిర్వహిస్తున్నట్టు తెలిపారు.అదే విధంగా నేషనల్ ఎక్సలెన్స్ అవార్డు-2025లని నటులు సుమన్, భాను చందర్, రుద్రనీల్ ఘోష్, శ్రీలేఖ మిత్ర, మౌబాని సర్కార్, పాప్ సింగర్ శిష్ట రక్షిత్, రాఘవ్ ఛటర్జీ, 5 జి క్రియేటర్ ప్రొఫెసర్ ఎన్ కే గోయల్, టెలికాం డిప్యూటీ డైరెక్టర్ అనిల్ శర్మ, ఆంధ్ర ప్రదేశ్ మెడిటెక్ జోన్ ఫౌండర్ సీఈవో మేనేజింగ్ డైరెక్టర్ జితేంద్ర శర్మ, ఆంధ్ర యూనివర్సిటీ బయో-టెక్నాలజీ లాబ్స్ ప్రొఫెసర్ రవికిరణ్, బయో టెక్నాలజీ రంగంలో సాధించిన ఆవిష్కరణలకు గాను, మహిళా సాధికారికత సంస్థ షీరో హెూమ్ ఫుడ్ వ్యవస్థాపకులు తిలక్ వెంకటస్వామి, జయశ్రీ తిలక్ లకు ప్రధానం చేయనున్నామని తెలిపారు. అలాగే బాలీవుడ్ నటులు నైనా గంగూలీ, ధని బోస్, పాయల్ ముఖర్జీ, అల్వియా ముఖర్జీ, ప్రీతా ముజెండార్ లకు యంగ్ టాలెంట్ అవార్డ్స్ అందించనున్నామని వెల్లడించారు.ఈ వేడుకల్లో క్రేజీ స్టార్ ముంతాజ్ సర్కార్ ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నారని చెప్పారు. ఎఫ్ టీపీసి సంస్థ కార్యదర్శి విజయ్ వర్మ మాట్లాడుతూ ఈ జాతీయ స్థాయి పురస్కారాలని విశాఖలో నిర్వహించించడం ఆనందంగా ఉందని, తద్వారా విశాఖ పేరు జాతీయ స్థాయిలో మరోసారి మారుమ్రోగనుందని తెలిపారు. వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు ఒకే వేదికపైకి రావడం రాష్ట్రానికే గర్వకారణమని ఎఫ్ టీపీసి ఇండియా అధ్యక్షులు చైతన్య జంగా పేర్కొన్నారు. అవార్డ్స్ ఈవెంట్ కి అందరూ ఆహ్వానితులే అని, ఉచిత పాస్ లకై 6309708177 నెంబర్ కు వాట్సాప్ లో హాయ్ అని మెసేజ్ చేస్తే ఉచిత పాస్ పంపిస్తామని తెలిపారు. బిగ్ బాస్ బ్లాక్ స్టార్ షాని సాల్మన్ మాట్లాడుతూ వేడుకలకు దేశం నలుమూలల నుండి ప్రముఖులు విచ్చేయనున్నారని తెలిపారు. ముఖ్య అతిథి నైనా గంగోలి మాట్లాడుతూ విశాఖ షుఉటింగ్ ల కు అనువైన ప్రదేశమని తెలిపారు. ఈ సమావేశంలో థియేటర్ ఆర్టిస్ట్ ప్రీతా ముజెండార్, తదితరులు పాల్గొన్నారు.

## 16న శ్రీ లహరి కృష్ణ అమృత్ గీతాయన్ ఆల్బమ్ విడుదల

### - పోస్టర్ ఆవిష్కరించిన మనుజ్యోతి ఆశ్రమం ప్రతినిధులు



విశాఖపట్నం మార్చి 13 మేజర్ న్యూస్

మనుజ్యోతి ఆశ్రమం వారి "ఓంకార్ స్వరూప్ శ్రీ లహరి కృష్ణ అమృత్ గీతాయన్" హిందీ ఆడియో ఆల్బమ్ మార్చి 16న తేదీన ఆదివారం గురుజాడ కళాక్షేత్రంలో విడుదల చేయనున్నట్లు మనుజ్యోతి ప్రతినిధి నరవ ప్రకాష్ రావు తెలిపారు. వైజాగ్ జర్నలిస్టు ఫోరం ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ను, ఇన్విటేషన్ ను ఆశ్రమ నిర్వాహకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆశ్రమ ప్రతినిధులు ఎస్ఎన్ ప్రసాద్,అప్పారావు లు మీడియాతో మాట్లాడారు. 75 ఏళ్లుగా ఒకే దేవుడు ఒకే దేశము, ఒకే కుటుంబం సిద్ధాంతమును ఆచరిస్తూ మనుజ్యోతి ఆశ్రమం ప్రపంచమంతట దేశీయ సమైక్యత సమావేశాలు నిర్వహించిందని ఈ సందర్భంగా తెలిపారు. దీనిలో భాగంగానే విశాఖ గురజాడ కళాక్షేత్రంలో ఆడియో ఆల్బమ్ విడుదలను ఏర్పాటు చేశామన్నారు. దేవాశీర్ లారి ప్రొడక్షన్ వారి "ఓంకార్ స్వరూప్ శ్రీ లహరి కృష్ణ అమృత్ గీతాయన్ " అను హిందీ ఆధ్యాత్మిక పాటల ఆల్బమ్ విడుదల కార్యక్రమం వైభవంగా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ ఆధ్యాత్మిక పాటలు భగవంతుని గురించి జ్ఞానమును తెలుసుకొనుటకు, నేటి నవీన సముదాయమునకు ఉపయోగకరంగా ఉంటుందని వెల్లడించారు. ఆంధ్ర యూనివర్సిటీ ప్రొఫెసర్ వి బాల మోహన్ దాస్ అధ్యక్షతన జరగనున్న ఈ విడుదల కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ గజల్ శ్రీనివాస్, రిటైర్డ్ డిజిపి సిక్కిం అత్తిలి సుధాకర్, శివానంద ఆశ్రమ స్వామి విష్ణు దేవానంద సరస్వతి, మధ్యప్రదేశ్ కు చెందిన కెప్టెన్ శ్యాంసుందర్ త్రిపాఠి, తదితర ప్రముఖులు హాజరవుతారని వెల్లడించారు.ఆశ్రమ అధ్యక్షులు ఉపాజ్ నవరాజ ఆధ్వర్యంలో జరిగిన మీడియా సమావేశంలో ఆశ్రమ ప్రతినిధులు దేవ ఇంద్రన్, జయప్రకాష్ బాలచందర్, పైడ్రాజు సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## కాలువల దాటి, రోడ్ ఎక్కిన వ్యాపారం..




నరసన్నపేట మార్చి 14 మేజర్ న్యూస్:

నరసన్నపేట ప్రధాన రహదారి అభివృద్ధికై గత ప్రభుత్వం హయాంలో చేపట్టిన రోడ్డు వెడల్పు ప్రక్రియ, సెంటర్ డివైడింగ్, లైటింగ్ ప్రక్రియతో పట్టణవాసులు ఆనందం వ్యక్తం చేశారు. పట్టణానికి మంచి రోజులు వచ్చాయని సంతోషపడ్డారు. కానీ పట్టణ ప్రజల సంతోషం మున్నళ్ల ముచ్చటగానే ముగిసింది. ప్రధాన రహదారిపై ఆక్రమణలు పెరిగి ప్రస్తుతం రోడ్డు యధాస్థితికి చేరిపోయింది. గతంలో నిర్మాణాలు చేపట్టిన ప్రధాన కాలువలు ప్రస్తుతం కప్పేస్తున్నారు. కాలువలు దాటి వ్యాపార కార్యకలాపాలు విస్తరిస్తున్నాయి. ఇరువైపులా ఆక్రమణల పర్వం పెద్ద ఎత్తున సాగుతుంది. ఆక్రమణలు అడ్డుకోవలసిన మేజర్ పంచాయతీ అధికారులు చూసి చూడనట్టు వ్యవహరించడంతో రోజురోజుకు సత్యవరం జంక్షన్ నుండి పల్లిపేట జంక్షన్ వరకు ఆక్రమణలు పెరుగుతున్నాయి. విపరీతమైన ట్రాఫిక్ సమస్యతో ఇబ్బంది పడుతున్న పట్టణం ఆక్రమణలతో ట్రాఫిక్ సమస్య జటిలమైంది. వ్యాపార కార్యకలాపాలు రోడ్డెక్కడంతో పట్టణ ప్రజలు పరిసర ప్రాంత ప్రజలు విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పటికైనా పంచాయితీ అధికారులు స్పందించి ఆక్రమణలపై చర్యలు చేపట్టాలని పట్టణ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## పాలాభిషేకంతో శ్రీముఖ లింగేశ్వరస్వామికి చక్ర తీర్థ స్నానం.



జలుమూరు మార్చి 14 మేజర్ న్యూస్ :

దక్షిణ కాశీగా ప్రసిద్ధి గాంచిన మండలంలోని శ్రీముఖలింగేశ్వర స్వామిని శ్రీకూర్మం డో లోత్సవం సందర్భంగా స్వామివారిని ఆలయములో పూజలు చేసినట్లు ఆలయ ఈవో ప్రభాకర్ రావు తెలిపారు. అనంతరం పార్వతీ పరమేశ్వరులను పల్లకిలో అలంకరించి గ్రామోత్సవము నిర్వహించిన అనంతరం వంశధార నదిలో వేదమంత్రాలతో పాలాభిషేకం,చక్రతీర్థ స్నానం ఆచరించి నదీతీరంలో, పార్వతీ పరమేశ్వరులకు హారతులు ఇచ్చి మంగళ వాయిద్యాలతో ఆలయానికి తెచ్చి గర్భగుడిలో ఆసీనులు ఆసీనులు చేసిన అర్చకులు. ఈ కార్యక్రమంలో అర్చక సంఘం అధ్యక్షులు ఎస్వి చలం, పురోహితులు పాల్గొన్నారు.

## చెట్టుపై నుండి పడి వ్యక్తి మృతి

మునగపాక మార్చి 14 మేజర్ న్యూస్



మండలంలోని మూలపేట గ్రామానికి చెందిన కూలి రైతు చెట్టుపై నుండి పడి దొడ్డి మహేశ్వరరావు (68) అనే వ్యక్తి శుక్రవారం మృతి చెందారు. వివరాల్లోకి వెళితే మూలపేట గ్రామంలో కూలి పని చేస్తూ జీవనం సాగిస్తున్న దొడ్డి మహేశ్వరరావు అనే వ్యక్తి రోజువారి కూలిపనుల్లో భాగం శుక్రవారం మధ్యాహ్నం చింత చెట్టు ఎక్కి ప్రమాదశాత్తూ జారిపడి మృతి చెందాడు. మృతునికి ఇద్దరు కుమార్తులు,భార్య వున్నారు. ఈ మధ్యకాలంలో కుమార్తె భర్తతో పాటు పెద్ద కుమారుడు ప్రమాదశాత్తూ మరణించారు. ఆ కుటుంబానికి పెద్ద దిక్కువగా వుంటున్న మహేశ్వరరావు ఆదాయంతోనే ఆ కుటుంబ జీవనం సాగిస్తుంది. ఈ మృతితో ఆ కుటుంబా తీరని దుఖసాగరంలో మునిగింది. మహేశ్వరరావు మృతితో కుటుంబం రోడ్డునపడిరదని ఆ కుటుంబాన్ని కూటమి ప్రభుత్వం ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## బీసీ వసతి గృహ అభివృద్ధికి రూ.9లక్షలు మంజూరు.

### - పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి.



నరసన్నపేట, మార్చి 14 మేజర్ న్యూస్:

నరసన్నపేట వెనుకబడిన తరగతుల బాలికల వసతి గృహ అభివృద్ధికి రూ.9లక్షలు నిధులు మంజూరు చేయడం జరిగిందని నరసన్నపేట శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి అన్నారు. నరసన్నపేట మండల కేంద్రంలోని స్థానిక దేశవానిపేట వద్ద ఉన్న బాలికల వసతి గృహంలో మౌలిక వసతులు కల్పనకు ఈ నిధులు వినియోగించినట్లు ఎమ్మెల్యే అన్నారు. శుక్రవారం అభివృద్ధి పనులను ప్రారంభించిన ఆయన మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం కూటమి ప్రభుత్వంలో సాధ్యమన్నారు. ముఖ్యంగా విద్యార్థినిలు చదువుపై దృష్టి సారించాలంటే వారికి మౌలిక సదుపాయాలు అందజేయాలని అందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. విద్యార్థినుల మరుగుదొడ్లు, స్నానపు గదులు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నట్లు తన దృష్టికి రావడంతో ఈ దిశగా నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో నియోజవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన , కాలింగ కార్పొరేషన్ చైర్మన్ రోణంకి కృష్ణం నాయుడు, బైరి భాస్కరరావు, మేజర్ పంచాయతీ ఉప సర్పంచ్ సాసుపల్లి కృష్ణబాబు, వార్డు సభ్యులు బోయిన సతీష్, గొలివి రామారావు, జామి వెంకట్రావు, ఉన్న వెంకటేశ్వరరావు, కూటమి నాయకులు,కార్యకర్తలు, ఇతర ప్రజాప్రతినిధులు,అధికారులు, ఉపాధ్యాయులు ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## నాటు సారా రహిత గ్రామాలుగా తీర్చిదిద్దడానికి చేపట్టిన నవోదయ2.0

### -ఎక్సైజ్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వి రామకృష్ణ



గొలుగొండ మార్చి 13 మేజర్ న్యూస్

గొలుగొండ మండలంలో గింజర్తి గ్రామపంచాయతీలో గ్రామ సర్పంచ్ శ్రీమతి భీమిరెడ్డి పెర య్య మ అధ్యక్ష తన గ్రామ సభ నిర్వహించగా గొలుగొండ ప్రొహిబిషన్%ు% ఎక్సైజ్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వి రామకృష్ణ రాష్ట్ర ప్రభుత్వ నాటుసారా రహిత గ్రామాలుగా తీర్చిదిద్దడానికి చేపట్టిన నవోదయం 2.0 కార్యక్రమములో భాగంగా ఈ రోజు గొలుగొండ మండలం, గింజర్తి గ్రామములో ప్రజానాట్యమండలి వారిద్వారానాటు సారా త్రాగడం వలన కలిగే దుష్ప్రబావాలు మరియు దుష్ఫలితాలు వాటి గురించి వివరించారు ఈ కార్యక్రమంలో గొలుగొండ ప్రోహి బిన్ %ు% ఎక్సైజ్ స్టేషన్ ఎస్ ఐ రహీమ్ మరియు తోటి సిబ్బంది కె చిన్నయ్య హెచ్ టీ లావరాజు ఈ సి మరియు గ్రామ కార్యదర్శి కె వెంకట నాగ శివ మరియు గ్రామ పెద్దలు ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉన్నారు

## నేడు అచ్యుతాపురం మండలం ఎం జగన్నాధపురంలో

### -స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర జిల్లా స్థాయి కార్యక్రమం-పాల్గొననున్న రాష్ట్ర వ్యవసాయ శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి

అనకాపల్లి ప్రతినిధి, మార్చి 14, మేజర్ న్యూస్:

స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం అచ్చుతాపురం మండలం ఎం. జగన్నాధపురం గ్రామంలో నిర్వహించే కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి బి. రాజశేఖర్, జిల్లా ఇన్చార్జి అధికారి గిరీషా పి. ఎస్., జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ పాల్గొన్న ఉన్నారని శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎం జగన్నాధపురం లో స్వచ్ఛత కార్యక్రమం లో పాల్గొన్న ఉన్నారని అన్నారు.అనంతరం ఎస్ డబ్ల్యు పి సి షెడ్ మరియు అంగన్వాడీ సెంటర్లను సందర్శించి గ్రామ సభలో పాల్గొంటారు. అనంతరం ఫ్యాక్టరీలలో మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొంటారు. చివరగా పరవాడ మండలం తానాం రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించనున్నారని తెలిపారు.

## 150 మంది విద్యార్థులు కు కరాటే శిక్షణ ప్రారంభం,



కశింకోట మార్చి 14 మేజర్ న్యూస్:

కశింకోట గ్రామంలో %ాబౌ×ౌం% హాస్టల్లో 150 మంది బాలికలకు కరాటే శిక్షణ ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సబ్ ఇన్స్పెక్టర్ కె.లక్ష్మణ్ రావు హాజరయ్యారు.కరాటే ఉపాధ్యాయుడు ఈశ్వర్ విద్యార్థినులకు స్వీయరక్షణను పెంపొందించేందుకు ప్రత్యేక శిక్షణ అందిస్తున్నారు. స్వీయరక్షణ నైపుణ్యాలు బాలికలకు ధైర్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో హాస్టల్ సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

## నేడు పెందుర్తి ఎమ్మెల్యే కార్యాలయంలో ప్రజాదర్బార్

### -ప్రజా సమస్యల పరిష్కార వేదిక

పరవాడ, మార్చి 14 ,మేజర్ న్యూస్:

పెందుర్తి నియోజకవర్గంలో గల ప్రజా సమస్యలు వ్యక్తిగత సమస్యలపై ప్రత్యేక ప్రజా పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు శుక్రవారం తెలిపారు. పెందుర్తి సుజాతనగర్ లో గల తన కార్యాలయంలో శనివారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు ప్రజా పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నానని వీటిలో ఫిర్యాదు చేసే ప్రతి ఒక్కరూ కూడా తమ ఆధార్ నెంబర్ను తమ ఫోన్ నెంబర్ను ప్రత్యేకంగా దరఖాస్తుపై రాసి అందజేయాలని తాను కోరుతున్నానని అన్నారు. తప్పనిసరిగా తమ కార్యాలయంలో అందించిన ప్రతి ఫిర్యాదుకు పరిష్కారం కోసం చర్యలు చేపడతామని ఈ అవకాశాన్ని ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు.

## జీవ వైవిధ్యం తోనే..మానవ జాతి మనుగడ.

### -పర్యావరణ పరిరక్షణ ఒక ఉద్యమంగా సాగాలి.-విద్యార్థి దశ నుండే వినియోగదారుల హక్కుల పట్ల అవగాహన ఉండాలి.-మార్చి 15 నేడు ప్రపంచ వినియోగదారుల దినోత్సవం.-జిల్లా కన్స్యూమర్ క్లబ్స్ మాస్టర్ ట్రైనర్ ఎల్.వి చలం.

పలాస,మార్చి 14,మేజర్ న్యూస్.



జీవ వైవిధ్యంతోనే మానవ మనుగడ సాధ్యపడుతుందని,పర్యావరణ పరిరక్షణ ఒక ఉద్యమంగా సాగాలని,విద్యార్థులకు విద్యార్థి దశనుండే వినియోగదారుల హక్కుల పట్ల అవగాహన కలిగి ఉండాలని జిల్లా కన్స్యూమర్స్ క్లబ్ మాస్టర్ ట్రైనర్ ఎల్వి చలం కోరారు.ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ..భారత ప్రభుత్వం ఈ ఏడాది "స్థిరమైన జీవనశైలికి సరైన పరివర్తన"అనే ఇతివృత్తం తో ప్రచారం నిర్వహించడం ద్వారా వినియోగదారులును చైతన్య పరిచే కార్యక్రమాలతో పనిచేస్తుందని ఎల్ వెంకటాచలం అన్నారు.గత దశాబ్దం రికార్డు స్థాయిలో అత్యంత వేడిగా ఉందని మరియు తీవ్రమైన వాతావరణం అనేక దేశాలలో నిత్యకృత్యంగా మారిందని అన్నారు.జీవితాలను మరియు జీవనోపాధిని దెబ్బతీస్తోంది.అదే సమయంలో జీవవైవిధ్య నష్టం,కాలుష్యం గ్రహం మానవ ఆరోగ్యానికి పెరుగుతున్న ముప్పును కలిగిస్తున్నాయి.ఈ సంక్షోభాల ప్రభావం పర్యావరణపరంగా మాత్రమే కాదు,ఆర్థికంగా మరియు సామాజికంగా కూడా ఉందని,స్థిరమైన అభివృద్ధి లక్ష్యాల (ఎస్ డిజి ఎస్) వైపు పురోగతిని దెబ్బతీస్తోందని స్పష్టంగా తెలుస్తుంది.మనం తినే విధానం,మనం ప్రయాణించే విధానం మనం కొనుగోలు చేసే మరియు ఉపయోగించే ఉత్పత్తులు మరియు సేవలలో ప్రాథమిక మార్పులు చేయవలసి ఉంటుంది.అయినప్పటికీ వినియోగదారుల కోసం స్థిరమైన మరియు ఆరోగ్యకరమైన ఎంపికలను మరింత అందుబాటును, ప్రజలకు మరియు గ్రహం కోసం స్థిరమైన జీవనశైలిని అందించడం కోసం మార్చి 15న జరిగే ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం 2025 సందర్భంగా కన్స్యూమర్స్ ఇంటర్నేషనల్,దాని సభ్యులు మరియు భాగస్వాములతో కలిసి స్థిరమైన జీవనశైలికి న్యాయమైన పరివర్తన కోసం ప్రపంచవ్యాప్త పిలుపులో ఐక్యమవుదాం పర్యావరణ కాలుష్యం(గాలి,రసాయన మరియు ప్లాస్టిక్ కాలుష్యంతో సహా) ఇప్పటికే ప్రతి సంవత్సరం కనీసం 9 మిలియన్ల అకాల మరణాలకు కారణమవుతుంది.స్థిరమైన జీవనశైలిని అందించడానికి గ్రహ సరిహద్దులను దాటకుండా ప్రజల హక్కులు మరియు అవసరాలను తీర్చడానికి మనం ఇప్పుడే చర్య తీసుకోవడం చాలా అవసరం.స్థిరమైన జీవనశైలికి న్యాయమైన పరివర్తన కోసం కృషి చేయాలి ఆహారం,నీరు,శక్తి,చలనశీలత,వినియోగ వస్తువులు,గృహనిర్మాణం,ఆర్థికం మరియు విశ్రాంతి వంటి ప్రధాన రంగాలలో స్థిరమైన జీవనశైలిపై దృష్టి పెట్టాలని ఆయన స్పష్టం చేశారు.

## ఆవిర్భావ దినోత్సవానికి జనసైనికులు..



నరసన్నపేట మార్చి 14 మేజర్ న్యూస్ :

పిఠాపురంలో జరుగుతున్న జనసేన ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొనేందుకు నరసన్నపేట నియోజకవర్గ ఇంచార్జ్ బలగ ప్రవీణ కుమార్ ఆధ్వర్యంలోని జనసైనికులు పెద్ద ఎత్తున స్థానిక పైడితల్లి ఆలయము నుండి శుక్రవారం బయలుదేరి వెళ్లారు. హలో నరసన్నపేట చలో పిఠాపురం కార్యక్రమానికి నరసన్నపేట నియోజకవర్గ వీరమహిళలు, జనసేన నాయకులు, జనసైనికులు పాల్గొంటున్నారని, జనసేనని మార్గదర్శనాన్ని అనుసరించి ముందుకు సాగుతామని, సామాజిక బాధ్యతతో జనసేన పార్టీ పనిచేస్తుందని, రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా జనసేన అధినేత పవన్ నాయకత్వంలో ముందుకు సాగుతామని ఈ సందర్భంగా బలగ ప్రవీణ్ అన్నారు.

# ఆత్మస్థైర్య%శీ%తో ముందుకెళ్లండి
## అరకు సీఐ హిమగిరి



**డుంబ్రిగుడ, మార్చి 14 మేజర్ న్యూస్:-**

పది పరీక్షలకు భయాన్ని వీడి ఆత్మస్థైర్యంతో ముందుకెళ్లాలని అరకు సీఐ హిమగిరి విద్యార్థులను ఆకాంక్షించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత, బాలుర గిరిజన ఆశ్రమ, బాలికల పాఠశాలలను తనిఖీ వారితో ముచ్చటించారు. పరీక్ష కేంద్రాల్లో ఏర్పాటు చేసిన సౌకర్యాలపై పరిశిలించిన ఆయన మాస్ కాపీయింగ్ కు తావులేకుండా చూడాలని ఉపాధ్యాయ సిబ్బందికి సూచించారు. అనంతరం ఆయా పాఠశాలల విద్యార్థులతో మాట్లాడ్డారు. పాఠశాల స్థాయిలోనే ఉన్నత చదువులకు అస్కారంగా ఉంటుందని, పది పరీక్షలను నిర్భయంగా హాజరై మంచి ఫలితాలను సాధించాలన్నారు. బాలికల ఆశ్రమ పాఠశాల విద్యార్థినిలకు గంజాయి, మాదక ద్రవ్యాలు, సైబర్ క్రైం నేరాలపై అవగాహన కల్పించారు. పోలీసు సిబ్బంది తదితరుల పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు



**డుంబ్రిగుడ, మార్చి 14, మేజర్ న్యూస్:-**

మండలంలోని అరుకు పంచాయతీ కేంద్రం ప్రభుత్వ ఉన్నత పాఠశాల సమీపంలోని జాతీయ రహదారిలో రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. కితలంగి పంచాయతీ దూదుగుడ గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు అరకులోయ నుంచి డుంబ్రిగుడ వైపూ వస్తుండగా, పాడేరు నుంచి అరకు వైపూ వస్తున్న ప్రభుత్వ వాహనం ఎదురెదురుగా ఢీ కొన్నాయి. సంఘటనలో బైకులో ప్రయాణిస్తున్న ఇద్దరు యువకులకు తీవ్ర గాయాలయ్యాయి. అరకు వైపూ, వస్తున్న రంపచోడవరం డీఏఎఫ్వో వాహనాన్ని బైకు అదుపు తప్పి ఢీ కొన్నట్లు స్థానికులు తెలిపారు. అపస్మారక స్థితిలో కొట్టుమిట్టడాడుతున్న క్షతగాత్రులను ప్రైవేటు వాహనంలో స్థానిక రేంజర్ శ్రీనివాసరావు సమక్షంలో సిబ్బందితో అరకులోయ ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు.

# బాల్యవివాహలు, బాల కార్మిక, బాలల అక్రమరవాణాపై. అప్ హెూల్డ్ శిక్షణా శిభిరం



**శ్రీకాకుళం, మార్చి 14, మేజర్ న్యూస్:**

అప్ హెూల్డ్ స్వచ్ఛంద సంస్థ ఆద్వర్యంలో మార్చి 12,13,14 తేదీలతో మూడు రోజులు, ఎచ్చర్ల మండలం కాంగరాం గ్రామంతో బాల్య వివాహాలు, బాల కార్మిక, బాలల అక్రమరవాణా అంశాలపై ప్రత్యేక తర్ఫీదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మణ్యం, శ్రీకాకుళం, విశాఖ పట్టణం, %ూ.ూ.=%. నాలుగు జిల్లాల నుండి సుమారు 120 మంది శిక్షణ శిభిరం లో పాల్గొని శిక్షణ పొందారు సంస్థ ఛైర్మన్ అంజరి ఫిలిప్ ఆమోత ఆధ్వర్యంలో నిర్వహించే శిక్షణా శిభిరంలో ముఖ్యంగా రిసోర్స్ పర్సన్స్ గా డేవిడ్ రాజు, చంద్రశేఖర్, చైర్మన్ తరగతులను నిర్వహించారు. శిక్షణ పొందిన గ్రామ పెద్దలు, ఆయా గ్రామాలతో ప్రజలను చైతన్యం చేయడానికి, అప్ హెూల్డ్ స్వచ్ఛంద పనిచేయడానికి ప్రతిజ్ఞ పూనారు. బాల్యవివాహాల నిషేద చట్టం 2006, బాల కార్మిక చట్టం మరియు ఫోక్స్ చట్టం గూర్చిన అవగాహనను ప్రజలకు వివరించారు.

# ఘనంగా గొలుగొండజనసేన పార్టీ 12 వ ఆవిర్భావ సభకు
## -మండల పార్టీ అధ్యక్షుడు గండం దొరబాబు ఆధ్వర్యంలో



**గొలుగొండ మార్చి 14 మేజర్ న్యూస్బీ**

గొలుగొండ మండలం నుండిజనసేన 12వ ఆవిర్భావ సభకు గొలుగొండ జనసేన పార్టీ అధ్యక్షుడు గండం దొరబాబు ఆధ్వర్యంలో జనసేన అధినేత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు పిఠాపురంలో జరిగే ఆవిర్భవ సభకు గొలుగొండ మండలం నుండి గండం దొరబాబు ఆధ్వర్యంలో అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు గొలుగొండలోశుక్రవారం నాడు జనసేన పార్టీ ఆవిర్భవా సభకు మండల పార్టీ ప్రధాన కార్యదర్శి సలాదుల ప్రసాదు బాబు జనసేనపార్టీ సీనియర్ నాయకులు రేగుబల్ల శివ బీసీ సెల్ అధ్యక్షులు దుంగల రమేష్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బోయిన చిరంజీవి గొలుగొండ మండలం జనసేన నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున పిఠాపురం సభకు తరలి వెళ్లడం జరిగినది

# నేడు ఎమ్మెల్యే కార్యాలయంలో ప్రజా గ్రీవెన్స్



**శ్రీకాకుళం, మార్చి 14, మేజర్ న్యూస్:**

శ్రీకాకుళం నియోజకవర్గ ఎమ్మెల్యే శంకర్ విశాఖ ఏ కాలనీలో ఆఫీసులో ఉదయం 9 గంటల నుండి అందుబాటులో ఉంటారని పార్టీ కార్యాలయం ఒక ప్రకటనలో తెలియజేసింది. శ్రీకాకుళ పట్టణం, గార, శ్రీకాకుళం రూరల్ మండలంలోని ప్రజా సమస్యలు ఏవైనా ఉంటే వాటిని తమ దృష్టికి తీసుకువస్తే, పరిశీలించి, పరిష్కారానికి తగు చర్యలు చేపడతామని, ఈ ప్రజా గ్రీవెన్స్ అందరు వినియోగించుకోవాలని ఎమ్మెల్యే గొండు శంకర్ తెలియజేశారు

# మార్చి 20న తపాల అదాలత్
## -సూపరింటెండెంట్ అఫ్ పోస్ట్ ఆఫీస్ వి.హరిబాబు




**శ్రీకాకుళం, మార్చి 14, మేజర్ న్యూస్:**

శ్రీకాకుళం పోస్టల్ డివిజన్ పరిధిలోని తపాల వినియోగదారులు యొక్క వ్యక్తిగత ఫిర్యాదులు, సమస్యలు పరిష్కరించు నిమిత్తం మార్చి 2న సూపరింటెండెంట్ వారి కార్యాలయం, రెల్ల వీధి, %ూా=% డిగ్రీ కాలేజ్ దగ్గర, శ్రీకాకుళం-532001 నందు సూపరింటెండెంట్ వారిచే తపాల అదాలత్ నిర్వహించబడునని సూపరింటెండెంట్ అఫ్ పోస్ట్ ఆఫీస్ వి హరిబాబు ఒక ప్రకటనలో తెలిపారు. తపాల సేవలకు సంబంధించిన ప్రత్యేక వ్యక్తిగత ఫిర్యాదులు ఈ అదాలత్ నందు చర్చించబడును. శ్రీకాకుళం పోస్టల్ డివిజన్ పరిధిలోని తపాల వినియోగదారులు తమ సమస్యలు, ఫిర్యాదులు మార్చి 20వ తేది లోగా "తపాల అదాలత్" అనే శీర్షికతో "వి హరిబాబు, సూపరింటెండెంట్ ఆఫ్ పోస్టాఫీసు, శ్రీకాకుళం పోస్టల్ డివిజన్-శ్రీకాకుళం 532001" అనే చిరునామకు పంపవలేను, గడువు తేదీ తర్వత వచ్చిన దరఖాస్తులు స్వీకరించబడవు. ఫిర్యాదులు వ్యక్తిగతంగా కూడా తీసుకొని అదాలత్ కు హాజరు కావొచ్చును. ఆర్థిక అవకతవకలు సంబందించిన విషయములపై పిర్యాదులు తీసుకోబడవు.

# జోన్ 6 పట్టణ ప్రణాళికలో ఆ ఇద్దరూ ఇద్దరే
## -వాటాలు పంచుకుంటున్న టి పి బి ఓ లు..-వార్డులు పంచుకుంటూ దోచుకుంటున్న వైనం -సచివాలయం ప్లానింగ్ సెక్రటరీ తో చేతులు కలిపిన టీ పి బి ఓ లు




**గాజువాక, మార్చి 14 ,మేజర్ న్యూస్**

జీవీఎంసీ గాజువాక జోనల్ కార్యాలయంలో పట్టణ ప్రణాళిక విభాగంలో పనిచేస్తున్న టౌన్ ప్లానింగ్ బిల్డింగ్ ఇన్స్పెక్టర్లు ( టి పి బి ఓ) గా ఉన్న ఇద్దరు వ్యక్తులు గాజువాక నియోజకవర్గం లో ఉన్న అన్ని వార్డులను చెరి సమానంగా పంచుకొని లక్షలాది రూపాయలను వసూలు చేస్తున్నారని విశ్వసనీయ సమాచారం. వార్డు సచివాలయం ప్లానింగ్ అధికారులతో కలిసి బిల్డింగులను తనిఖీ చేయవలసిన బిల్డింగ్ ఇన్స్పెక్టర్లు సచివాలయం ప్లానింగ్ అధికారులతో చేతులు కలిపి భవన నిర్మాణ యజమానుల నుంచి లక్షలాది రూపాయలను వసూలు చేస్తూ తమ జోబిలు నింపుకుంటూ జీవీఎంసీ ఆదాయానికి భారీగా గండి కొడుతున్నారు. వార్డు ప్లానింగ్ సెక్రెటరీ నుంచి పదోన్నతపై ఇటీవలే టౌన్ ప్లానింగ్ బిల్డింగ్ ఇన్స్పెక్టర్లు గా గాజువాక జోన్ 6 కు వచ్చిన ఇద్దరు ఇన్స్పెక్టర్లు ప్రభుత్వము ఇచ్చిన జీవోను తమకు అనుకూలంగా మరల్చుకుని లక్షలాది రూపాయలను వసూలు చేస్తున్నారు. పదోన్నతపై వచ్చి ఆరు నెలల గడవకముందే వార్డ్ టౌన్ ప్లానింగ్ సెక్రటరీగా పనిచేసిన అనుభవంతో వార్డులోని ఇంటి యజమానుల దగ్గర నుంచి ఏ విధంగా డబ్బులు రాబట్టాలో క్షుణ్ణంగా తెలుసుకోవడంతో గాజువాక జోనల్ కార్యాలయమునకు వచ్చినప్పటి నుంచే వాటాలు పంచుకుంటున్నారు. ఇంటి నిర్మాణ అనుమతులకు కనీస నియమ నిబంధనలు ఉండాలని జీఓ ఉన్న భవన యజమానులు దగ్గరకు వెళ్లి మా వాటా మాకు పంపించాల్సిందే అని చెప్పడం గమనార్హం. దొంగలు ఊర్లు పంచుకునే విధంగా గాజువాక నియోజకవర్గంలో ఉన్న జీవీఎంసీ పరిధి వార్డులను చెరోసగం పంచుకొని లక్షలాది రూపాయలను దోచేస్తూ జీవీఎంసీ ఆదాయానికి భారీగా గండి పెడుతున్నప్పటికీ అధికారులు ఎవ్వరు కూడా వీరిని ప్రశ్నించకపోవడం విడ్డూరంగా ఉంది. గాజువాక పట్టణ ప్రణాళిక విభాగంలో ఈ ఇద్దరు ఉద్యోగులు భవన నిర్మాణ యజమానులను జీవీఎంసీ కార్యాలయానికి రానివ్వకుండా బయట తమ కార్యకలాపాలు నిర్వహించడం చెప్పుకోదగ్గ విషయం. ఇప్పటికైనా గాజువాక పట్టణ ప్రణాళిక ఏసీపీ, టి పి ఓ, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్, చీఫ్ సిటీ ప్లానర్ ( సీసీపీ), డీసీపీలు గాజువాక పట్టణ ప్రణాళిక విభాగంలో పనిచేస్తున్న బిల్లింగ్ ఇన్స్పెక్టర్లపై మరింత లోతుగా దర్యాప్తు చేస్తే మరిన్ని విషయాలు వెలుగులోకి వస్తాయని పలువురు కోరుతున్నారు.

# కృష్ణ దేవి పేట లోఎస్పీ వారి ఉత్తర్వులు ప్రకారంఅవేర్నెస్ ఆన్ వీల్స్ కార్యక్రమాన్ని
## -కృష్ణా దేవి పేట ఎస్సై వై తార్కేశ్వరరావు




**గొలుగొండ మార్చి 13 మేజర్ న్యూస్**

గొలుగొండ మండలంలో కృష్ణా దేవి పేట పోలీస్ స్టేషన్ పరిధి లో అనకాపల్లి జిల్లా ఎస్పీ వారి ఉత్తర్వులు ప్రకారం కృష్ణా దేవి పేట ఎస్సై వై తారకేశ్వరరావు అవేర్నెస్ ఆన్ వీల్స్ కార్యక్రమాన్ని ఈరోజు కృష్ణా దేవి పేటలో నిర్వహించడం మైనది ముఖ్యంగా యువత డ్రగ్స్ మరియు చెడు మొదలగు వ్యసనాలు మరియు సైబర్ క్రైమ్ వలన బారిన పడకుండా అవగాహన కార్యక్రమాల గురించి మరియు మహిళలు పట్ల జరుగుతున్న క్రైమ్ కి ఎటువంటి శిక్షలు విధించబడును అని అవగాహన కార్యక్రమాలు మరియు ఇలీగల్ యాక్టివిటీపై విడియోస్ రోడ్డు షోద్వారా పబ్లిక్ కి యువతకి అవగాహన సదస్సు ప్రతి కూడలి నందు ఏర్పాటు చేసి అవగాహన ఎస్సై వై తారకేశ్వరరావు కల్పించారు

# 74వ వార్డులో స్వర్ణ నూకాంబిక అమ్మవారి సారి ఊరేగింపు



**గాజువాక , మార్చి 14,మేజర్ న్యూస్**

జీవీఎంసీ 74 వ వార్డు క్వారీ రోడ్డు లో ఉన్న స్వర్ణ నూకాంబిక అమ్మవారి ఈనెల 29 న కొత్త అమావాస్య పండుగ సందర్భంగా అమ్మవారి సారి ఊరేగింపు నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 74 వ వార్డు కార్పొరేటర్ తిప్పల వంశి రెడ్డి పాల్గొని ముందుగా అమ్మవారికి పూజల చేసి అనంతరం సారి నీ తలపై పెట్టుకుని ఊరేగింపు లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వంశి రెడ్డి మాట్లాడుతూ స్వర్ణ నూకాంబిక ఆలయం వెలసిన దగ్గర నుంచి గ్రామస్తులు నన్ను ముఖ్యఅతిథిగా పిలవడం, కొత్త అమావాస్య పండుగ, సారీ ఊరేగింపు తదితర కార్యక్రమాలు రోజుకొకటి జరుపుకోవడం ఆనందకరమైన విషయం అన్నారు. అమ్మవారు దీవెనలు ఈ గ్రామ ప్రజలు, గాజువాక నియోజకవర్గం ప్రజలందరూ పై ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయం కమిటీ సభ్యులు,మహిళ కమిటీ సభ్యులు, యువకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఏటియం దొంగలు దొరికారు



**పాలకొండ, మేజర్ న్యూస్**

ఏటియం ల లో డబ్బులు తీయడానికి సహాయం చేసున్నట్లు నటిస్తూ మోసం చేస్తున్న ముఠా ను పట్టుకున్నట్లు డిఏస్పీ ఎం. రాంబాబు తెలిపారు. శుక్రవారం పోలీస్ స్టేషన్ లో ఆయన విలేకరుల తో మాట్లాడారు. వడమ కు చెందిన సవరపు తామస్ ఇచ్చిన పిర్యాదు మేరకు ఈ కేసు నమెదు చేసామన్నారు. తన ఎటిఎం కార్డు నుంచి డబ్బులు తీయడానికి ఎస్ బి ఐ మెయిన్ బ్రాంచ్ ఎటిఎం కు వెళ్ళి, వరుసలో నిలబడి బ్యాలన్స్ చెక్ చేస్తుండగా, అక్కడే లైన్ లో ఉన్న వ్యక్తి తనకు సహాయం చేస్తున్నట్టు నటించి, అతని ఎటిఎం ను ను మార్చి వేసి, అదే కలర్ కల్గిన ఎటిఎం ను ఇచ్చివేసి, కంప్లైంట్ ఎటిఎం ను వుపయోగించి దఫా దఫాలుగా డబ్బులు విత్ డ్రా చేస్తారన్నారు వీళ్ళు ఇద్దరు వస్తారు, ఎక్కడ ఏటీఎంలు టెక్నికల్ ఇషయ్యలు ఉంటాయో వాటిని ఎంచుకొని, ఒకరు ఎటిఎం బయట నిల్చునివుండి, ఇంకొకరు మాత్రం లైన్ లో నిల్చుని. లైన్ లో ఉన్న వాళ్ళకి సహాయం చేస్తున్నట్టు చేస్తూ, ఎటిఎం ట్రాన్సాక్షన్ చేస్తున్నప్పుడు సహాయం చేస్తున్నట్టు నటించి వెనుకనుండి వాళ్ల యొక్క ఎటిఎం పిన్ ను అబ్జర్వ్ చేసి, కార్డు బయటకి వచ్చే సమయం లో, కార్డు మీద డస్ట్ క్లీన్ చేస్తున్నట్టు నటించి, వీళ్ళ దగ్గర అదే తరహాలో ఉన్న వేరే కార్డు (ఫేక్) కార్డును వాళ్ళకి ఇచ్చి, అక్కడి నుండి పరారై, ఆ ఎటిఎం కార్డు ఉపయోగించి అమౌంట్ విన్డాల్ చేస్తూ ఉంటారు. మొత్తం అమౌంట్ కార్డు లో అయిపోయిన తరువాత ఆ కార్డు ను ఇంకొకరికి మారుస్తూ ఆఫన్స్ ను కొనసాగిస్తారు. 4,10,000 నగదు, స్విఫ్ట్ కారు, రెండు సెల్ ఫోన్ లు, 78 ఫేక్ ఎటియం కార్డులు స్వాదినం చేసుకున్నామని తెలిపారు. ఈ కేసు చేదించిన సిఐ మజ్జి చంద్రిమౌళి, ఎస్సై ప్రయెగా మూర్తి, రాజేష్, నారాయణ లను ఆయన అభినందించారు. ఈ విలేకరుల సమావేశం లో సిఐ మజ్జి చంద్రమౌళి, ఎస్సై ప్రయెగమూర్తి, సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా ప్రత్యేక అధికారి అహ్మద్ బాబు నేడు జిల్లాకు రాక

**విజయనగరం బ్యూరో, మార్చి 14, మేజర్ న్యూస్ :**



ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాల అమలుపై పర్యవేక్షణ చేసే నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం జిల్లాకు నియమించిన ప్రత్యేక అధికారి, సీనియర్ ఐ.ఏ.ఎస్. అధికారి, రాష్ట్ర సహకార శాఖ కమిషనర్ అహ్మద్ బాబు శనివారం జిల్లాలో పర్యటించనున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ తెలిపారు. ప్రత్యేక అధికారి ఉదయం 10 గంటలకు జిల్లాకు చేరుకొని స్వచ్ఛంధ్ర కార్యక్రమాల్లో పాల్గొంటారని తెలిపారు. 10-30 గంటలకు కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో నిర్వహించే సమావేశంలో పాల్గొని జిల్లాలో ప్రభుత్వ పథకాలు అమలు, ఆదాయ ఆర్జన శాఖల ద్వారా ప్రభుత్వ ఆదాయం పెంపుదల లో సాధించిన ప్రగతి తదితర అంశాలపై సమీక్షిస్తారని పేర్కొన్నారు.

# నాణ్యమైన విద్యను అందించేందుకు విద్యాశాఖ మంత్రి లోకేష్ కృషి:
## - పెంట జెడ్పీ హైస్కూల్ హెడ్మాస్టర్ చింత రమణ ని సన్మానించిన ఎమ్మెల్యే శ్రీ బేబీనాయన:



**బొబ్బిలి మార్చి 14: మేజర్ న్యూస్:**

రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు కు నాణ్యమైన విద్యను అందించేందుకు విద్యాశాఖ మంత్రి లోకేష్ కృషి చేస్తున్నారని బొబ్బిలి ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కె కె రంగారావు (బేబినాయన) తెలిపారు. విజయనగరం జిల్లా, బొబ్బిలి మండలం పెంట జెడ్పీ హైస్కూల్ హెడ్మాస్టర్ శ్రీ చింత రమణ నిన్న పాఠశాలలో గుంజీలు తీసిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయ్యి, లిరాష్ట్ర విద్యాశాఖ మంత్రి శ్రీ నారా లోకేష్ సైతం స్పందించిన విషయం తెలిసిందే. ఎమ్మెల్యే ఆర్.వీ.ఎస్.కే.కే.రంగారావు (బేబీనాయన) శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చింత రమణ మాస్టారును దుశ్శాలువాతో సత్కరించి, వారి ఆలోచనను అభినందించారు. గౌరవ మంత్రి శ్రీ నారా లోకేష్ ఆధ్వర్యంలో పాఠశాలల విద్యా విధానాలలో భారీ మార్పులు రానున్నాయని, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేవిధంగా కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అల్లాడ భాస్కరరావు, రౌతు రామమూర్తి నాయుడు, సాయి రమేష్, కృష్ణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# డోలాయాత్రలో శ్రీ వేణుగోపాలస్వామి వారిని దర్శించుకున్న బొబ్బిలి ఎమ్మెల్యే శ్రీ బేబీనాయన:
## -భక్తులకు ప్రసాదం పంపిణీకి చేస్తున్న ఎమ్మెల్యే

**బొబ్బిలి మార్చి14: మేజర్ న్యూస్:**



బొబ్బిలి రాజుల ఇలవేల్పు శ్రీ వేణుగోపాలస్వామి వారికి ప్రతియేటా ఘనంగా నిర్వహించే డోలాయాత్రను శుక్రవారం బొబ్బిలి పట్టణం పూల్ బాగ్ లో నిర్వహించారు. బొబ్బిలి వేణుగోపాలస్వామి ఆలయం నుంచి తీసుకువచ్చిన ప్రతిమలను డోలా మండపము యందు ఉంచి, ప్రత్యేక పూజలు జరిపించారు. ఈ కార్యక్రమంలో గౌరవ ఎమ్మెల్యే శ్రీ ఆర్.వీ.ఎస్.కే.కే.రంగారావు (బేబీ నాయన) పాల్గొని, స్వామివారిని దర్శించుకొని అనంతరం భక్తులకు స్వయంగా స్వామివారి ప్రసాదాన్ని పంచిపెట్టారు. అనంతరం జరిగిన డోలాయాత్రలో బొబ్బిలి పట్టణం మరియు పరిసర ప్రాంతాల ప్రజలు పెద్దయెత్తుతున్న పాల్గొని స్వామివారిను దర్శించుకున్నారు.

# నాటు సారా నిర్మూలనకు కృషి:

## -ఎక్సైజ్ సిఐ చిన్నం నాయుడు




**బొబ్బిలి మార్చి 14: మేజర్ న్యూస్:**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నాటు సారా నిర్మూలనకు మరియు నాటు సారా రహిత ఆంధ్ర ప్రదేశ్ గా మార్చడానికి చేపట్టిన నవోదయం 2.%ఉ% కార్యక్రమంలో భాగంగా శుక్రవారం బొబ్బిలి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ పి.చిన్నం నాయుడు మరియు సిబ్బంది కలిసి బొబ్బిలి పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్, అన్నా క్యాంటీన్, మున్సిపల్ ఆఫీస్, సామాజిక ఆసుపత్రి, ఎంపిడిఓ ఆఫీస్, తహసిల్దార్ కార్యాలయం మొదలగు చోట్ల నవోదయం 2.0 పోస్టర్స్ ను అతికించడం జరిగింది. ఎవరైనా సారా తయారు చేసిన వారి,అమ్మిన వారి సమాచారాన్ని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సిబ్బందికి సమాచార%శీ% ఇవ్వాల్సిందిగా కోరడమైనది.

# ఖాదర్ బాబా దర్బార్ లో..13వ రోజు ఇఫ్తార్..



**విజయనగరం టౌన్, మార్చ్ 14, మేజర్ న్యూస్:**

సాటి మనిషిపై చూపించే ప్రేమే భగవంతుని చేరుకునే మార్గమని పవిత్ర సూఫీ మార్గ నిర్దేశకులు డాక్టర్ ఎండీ ఖలీలుల్లా షరీఫ్ షా ప్రవచించారు. సూఫీ సెహన్షా మొహమ్మద్ అతావుల్లా షరీఫ్ షా తాజ్ ఖాదరీ బొగ్దాది బాబా వారి తెర్వీ ను స్మరించుకుంటూ హుజూర్ హజరత్ సూఫీ ఆధ్యాత్మిక చక్రవర్తి బాబా సయ్యద్ ఖాదర్ అవులియా వారి దర్బార్ లో ఖాదర్ షా దర్గా దర్బార్ ముతవల్లి( ధర్మకర్త) మొహమ్మద్ ఖలీలుల్లా షరీఫ్ షా తాజ్ ఖాదరీ సాబిరీ(ఖలీల్ బాబు) సారథ్యంలో అన్న సమారాధనను నిర్వహించారు. అదేవిధంగా సంప్రదాయబద్ధంగాపవిత్ర రంజాన్ మాస పర్వదినాన్ని పురస్కరించుకుని పవిత్ర రంజాన్ మాస-13వ రోజు ఇఫ్తార్ విందును కూడా పవిత్ర శుక్రవారం నాడు ఘనంగా నిర్వహించారు. దర్గా, దర్బార్ ను దర్శించుకున్న జీవీఎంసీ మధుర వాడ జోన్ 2 కమిషనర్ కె కనకమహాలక్ష్మి, కేజీహెచ్ రిటైర్డు సూపరిండెంటెంట్ డాక్టర్, మిమ్స్ వైద్యురాలు పిగిలం మైథిలీతో కలిసి ఖలీల్ బాబు తనయుడు ముహమ్మద్ అహమ్మద్ భక్తులకు ఇఫ్తార్ అన్న సమారాధన చేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే బేబీనాయన:

## -లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**బొబ్బిలి, మార్చి 14: మేజర్ న్యూస్:**

ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులో ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కె కె రంగారావు (బేబినాయన) శుక్రవారం లబ్ధిదారులకు చెక్కులు ను పంపిణీ చేశారు.ఈ మేరకు బొబ్బిలి నియోజకవర్గ పరిధిలో ఉన్న కొందరు పేద మధ్యతరగతి వారికి ఆర్రోగ్య సమస్యలు రీత్యా, సీఎం సహాయనిధి నుంచి నిధులను మంజూరు చేయించడం జరిగిందని తెలిపారు. బొబ్బిలి పట్టణం మరియు నాలుగు మండలాల పరిధిలో సుమారు రూ15 లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం ద్వారా అందేలా ఎమ్మెల్యే కృషి చేసారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులో ఎమ్మెల్యే బేబినాయన చేతులు మీదుగా లబ్ధిదారులకు చెక్కులు అందజేసారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు మల్లపురెడ్డి సంతోష్ కుమార్, కోమటిపల్లి, రూ1,07,931/- కెల్ల అనూష, మెట్టవలస - లిరూ91,892/- గుల్ల స్వాతి, జగన్నాథపురం రూ52,380/-ఏగోటి శంకర్రావు, కోమటిపల్లి రూ20,000/- ?మరడ విజయ, కొండదేవుపల్లి - లిరూ45,000,రేజేటి సంజీవరావు, అలజంగి - రూ71,660, కొట్నాన భువనేశ్వరి, పాములవలస - లిరూ2,73,500,మల్లి నాగరాజు, అప్పయ్యపేట - లిరూ1,16,840, దంగుడుబియ్యం లోహిత్, సుందరాడ - లిమరూ1,20,885,తోట కార్తికేయ, బొబ్బిలి - లిరూ82,840,పప్పల పారమ్మ, పెంట - లిరూ65,000, తదితరులు ఉన్నారు.ఈ కార్యక్రమంలో మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు వాసిరెడ్డి సత్యనారాయణ, మాజీ సర్పంచ్ బేతనపల్లి రమణమూర్తి, కృష్ణ మూర్తి, సత్యన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ స్టీల్ ప్లాంట్ కు ప్యాకేజీ మోసపూరితం

## -స్టీల్ ప్లాంట్ కు గనులు నిర్వహణకు నిధులు ఇవ్వాలి: సిఐటియు




**బొబ్బిలి, మార్చి 14: మేజర్ న్యూస్:**

విశాఖ స్టీల్ ప్లాంట్ అమ్మ కప్పు నిర్ణయాన్ని రద్దు చేయాలని బొబ్బిలి చర్చి సెంటర్లో నిరసన రాష్ట్ర ప్రభుత్వం జోక్యం ఫలితంగా 16/1/25 కేంద్ర స్టీల్ మంత్రి కుమారస్వామి విశాఖ స్టీల్ ప్లాంట్ కు 11,440 కోట్లు ఆర్థిక ప్యాకేజీని ప్రకటించారు. ఈ ప్యాకేజీ దేనికి వినియోగిస్తుందో ఆనాడు స్పష్టంగా ప్రకటించలేదు. ఈలోగా ఈ ప్యాకేజీ పై అంబరాన్ని అంటే సంబరాలు చేశారు. దేశంలోనే గొప్ప ప్యాకేజ్ అని ఎన్డీఏ ప్రభుత్వం ఉక్కు సంకల్పం అని కీర్తించారు. చంద్రబాబు పట్టుదల వల్లే ఈ ప్యాకేజీ సాధ్యమైందని పొగడ్తలతో ముంచెత్తారు. 29 విశాఖ వచ్చిన స్టీల్ మంత్రిని గజమాలతో సత్కరించారు. పాలాభిషేకం చేశారు. మరుసటి రోజు ప్యాకేజీ వ్యవహారం తేటతెల్లమైంది. ప్యాకేజీ ప్లాంట్ కొనే వారిపై భారం తగ్గించే విధంగా ప్లాంట్ పై ఉన్న అప్పులు తీర్చడానికేనని స్పష్టమైంది.జనవరి 29, 30 తేదీల్లో స్టీల్ ప్లాంట్ కు వచ్చిన ఉక్కు శాఖ మంత్రి గారు ముఖ్య కార్యదర్శి గారు మీడియాతో మాట్లాడుతూ ఈ ప్యాకేజీ డబ్బులు అప్పులు తీర్చడానికి వినియోగిస్తాం ఉద్యోగులు జీతాలు, ముడి సరుకు కొనుగోలు కోసం ఈ డబ్బు వినియోగించం అని అన్నారు. ఇది పచ్చి మోసం గత వారం రోజుల నుండి స్టీల్ ప్లాంట్లో కాంట్రాక్ట్ కార్మికులను ఐదువేల మందిని పైగా తొలగించేందుకు స్టీల్ యాజమాన్యం అనేక ప్రయత్నాలు చేస్తుందని సిఐటియు జిల్లా అధ్యక్షులు పి.శంకర్రావు అన్నారు. 32 మంది ప్రాణ త్యాగాలతో ఉత్తరాంధ్రకు ప్రభుత్వ రంగ సంస్థలు సాధించుకుంటే ఈరోజు అధికారంలో ఉన్న పార్టీలు మోడీకి అమ్ముడుపోయి ఉత్తరాంధ్రకు తీవ్రమైన ద్రోహం చేస్తున్నారని అన్నారు. మన రాష్ట్రంలో ప్రకాశం అనంతపూర్ జిల్లాలో ఐరన్ హెూరు లిమిటెడ్ సర్వే చేసి మర్లపాడు బ్లాక్ లో 77 మిలియన్ టన్నులు, కొనిజేడు బ్లాక్ లో 7 మిలియన్ టన్నులు ఇనుప ఖనిజం రిజర్వులు ఉన్నాయని నివేదిక సమర్పించింది. సిఐటియు ఆ ఘనులు విశాఖ స్టీల్ ప్లాంట్ కేటాయించాలని కోరింది. కేంద్రంలో మోడీ ప్రభుత్వం రాష్ట్రంలో గత, ప్రస్తుత ప్రభుత్వాలు మోడీ ప్రభుత్వానికి అమ్ముడుపోయి ఉత్తరాంధ్రకు తీవ్రమైన ద్రోహం చేస్తున్నారని అన్నారు. 3 లక్షల కోట్లు విలువచేసే విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేట్ వాళ్లకు కారు చౌకగా అమ్మడం అన్యాయమని అన్నారు. వెనుకబడిన ఉత్తరాంధ్ర ప్రాంతాన్ని అభివృద్ధి చేయకపోగా ఉన్న ప్రభుత్వ రంగ పరిశ్రమను అమ్మడం అత్యంత దుర్మార్గమని అన్నారు విశాఖ స్టీలు ప్లాంట్ అమ్మకానికి వ్యతిరేకంగా ప్రజలు పోరాటాలకి కలిసి రావాలని కోరారు ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ నాయకులు జి శంకర్రావు భాస్కరరావు ఎస్ఎఫ్ఐ నాయకులు మణికుమార్ కిరణ్ కార్మికులు పాల్గొన్నారు.

# నిరుపేదలను ఆదుకోవడం లో ఆశజ్యోతి హెచ్ సి కృష్ణ మూర్తి

**పార్వతీపురం, మార్చి 14, మేజర్ న్యూస్ :**







నిరుపేదల ఆశ జ్యోతి పార్వతీపురం టౌన్ పోలీస్ స్టేషన్లో వృద్ధ మిత్ర కోఆర్డినేటర్ గా విధులు నిర్వర్తిస్తున్న హెడ్ కానిస్టేబుల్ కొమిరి. కృష్ణమూర్తి పార్వతీపురం పట్టణం లోని వివేక్ ట్యూషన్ సెంటర్ లోని 35 మంది పదవ తరగతి పేద విద్యార్థులకు అట్టలు, పెన్నులు, పెన్సిల్స్, స్కేల్స్ తదితర పరీక్ష సామగ్రి అందజేశారు. అనంతరం హెడ్ కానిస్టేబుల్ కొమిరి. కృష్ణమూర్తి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాతూప్రతి ఒక్క విద్యార్థి ప్రశాంతంగా పరీక్షలు వ్రాయాలని కోరారు. స్వామి వివేకానంద ,డా.ఏపీజే అబ్దుల్ కలాం, డా. బి.ఆర్ అంబేద్కర్ వంటి మహానుభావుల అడుగుజాడల్లో నడిచి దేశానికి మంచి పేరు తీసుకురావలని కోరారు. అనంతరం కృష్ణమూర్తి ని ఉపాధ్యాయులు మహంతి శ్రీనివాసరావు, నర్సింహ దేవ్, విద్యార్థులు దుశ్శాలువ కప్పి సన్మానించారుఈఈ కార్యక్రమం లో పోలీస్ సిబ్బంది, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# నూకాలమ్మ ఉత్సవాలలో అందరూ భాగస్వాములు కావాలి

## -ఉత్సవ కమిటీ అధ్యక్షులు అల్లిపిల్లి వేణుబాబు




**భీమునిపట్నం, మార్చి 14, మేజర్ న్యూస్ :**

భీమిలి గ్రామదేవత శ్రీశ్రీశ్రీ నూకాలమ్మ ఉత్సవాలలో భీమిలి ప్రజలంతా భాగస్వాములు కావాలని ఉత్సవ కమిటీ అధ్యక్షులు అల్లిపిల్లి వేణుబాబు అన్నారు. శనివారం ఉత్సవాల చాటింపు కార్యక్రమం సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూకాలమ్మ ఉత్సవాలకు ఏర్పాట్లు ఇప్పటికే జరుగుతున్నాయని, ఉత్సవాలు విజయవంతం చేయడానికి అందరూ సహాయ సహకారాలు అందించాలని కోరారు. ప్రధాన కార్యదర్శి ఎచ్చెర్ల హరి మాట్లాడుతూ ఉత్సవాలలో అధికారులు, ప్రజా ప్రతినిధులను స్థానిక నాయకులను కలుపుకొని రాజకీయాలకు అతీతంగా అమ్మవారి ఉత్సవాలు నిర్వహించబోతున్నామని అన్నారు. కోశాధికారి పిన్నింటి ఎర్రయ్య రెడ్డి మాట్లాడుతూ ఉత్సవాలను ప్రణాళికాబద్ధంగా నిర్వహిస్తామని తెలిపారు. కోఆర్డినేటర్ గొరపల్లి సన్యాసిరావు మాట్లాడుతూ ఉత్తరాంధ్ర స్థాయిలో ఘనంగా నిర్వహించే ఉత్సవాలలో భీమిలి నూకాలమ్మ ఉత్సవాలు ఒకటని అధికారికంగా అన్ని అనుమతులు తీసుకుని ఉత్సవాల ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు గంటా నూకరాజు, ఉత్సవ కమిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీ పాసి వినోద్ కుమార్, గొలగాని నరేంద్ర కుమార్, మైలపల్లి లక్ష్మణరావు, కదిరి ఎల్లాజి, అల్లిపిల్లి నర్సింగరావు, లాల్ బాబు, కుర్రోతు నాగేంద్ర, రాకోతు నర్సింగరావు, కనకల అప్పలనాయుడు, పి. శంకర్ సి. హెచ్.గౌరి నాయుడు, కొక్కిరి అప్పన్న, పిట్టా కృష్ణ, కంచర్ల కామేష్, మారోజు సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# నిర్మానుష్యమైన ప్రదేశాలలో పట్టణ పరిధిలో డ్రోన్ నిఘా తో నేరాలకు అడ్డుకట్టు.



**శ్రీకాకుళం, మార్చి ,14, మేజర్ న్యూస్**

శ్రీకాకుళం రెండవ పట్టణ పోలీసు స్టేషన్ పరిధిలో గల కిమ్స్ హాస్పటల్ పరిసరాలు,శాంతి నగర్ కాలనీ, బలగ తదితర నాగావళి నది పరివాహక ప్రాంతాలు, పట్టణ చివర ప్రాంతాలలో నిర్మానుష్యమైన ప్రదేశాలలో డ్రోన్ నిఘా పెట్టి,చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు అడ్డుకట్టు వేయడం జరుగుతుంది. జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం రెండవ పట్టణ చివర ప్రాంతాలలో బహిరంగంగా మద్యం సేవించడం ,గంజాయి సేవించడం,పేకాట, ఈవిటిజింగ్, చైన్ స్నాచింగ్ తడితర నేరాలు పై డ్రోన్ కెమెరాలతో నిఘా పెట్టీ పాడుపడిపోయిన బంగ్లాలు, నివాస గృహాలు పై డ్రోన్ కెమెరాలతో చిత్రీకరిరించి, బహిరంగంగా మద్యం సేవించడం గంజాయి సేవించడం వారు పట్టుబడితే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

# నూకంబికా అమ్మవారి దేవస్థానం ఈవోగా వెంపలి రాంబాబు

**విశాఖపట్నం, మార్చి 14, మేజర్ న్యూస్**



అనకాపల్లిలోని శ్రీ నూకాంబికా అమ్మవారి దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గా సింహాచలం దేవస్థానం లో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గా పని చేస్తున్న వెంపలి రాంబాబు రాంబాబు నియమితులయ్యారు. శ్రీ కనక మహాలక్ష్మి ఆలయంలో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గా పనిచేస్తున్న రాంబాబు ఇటీవల సింహాచలం దేవస్థానంకు బదిలీ అయ్యారు.ఆయనకు సహాయ కమీషనర్ గా పదోన్నతి లభించడంతో అనకాపల్లి దేవస్థానంకు సహాయ కమిషనర్ మరియు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గా నియమితులయ్యారు. ప్రస్తుతం నూకాలమ్మ అమ్మవారి దేవస్థానం ఇన్చార్జి ఈఓ గా దేవదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ ఎన్.సుజాత పనిచేస్తున్నారు. శనివారం వెంపలి రాంబాబు ఈవో గా బాధ్యతలు స్వీకరించే అవకాశాలున్నాయి.

# శ్రీశ్రీశ్రీ దుర్గా మల్లేశ్వరి అమ్మవారికి సుమారు కేజీ వెండి పళ్ళెము బహుకరణ.



**నర్సీపట్నం మార్చి 14 మేజర్ న్యూస్ :**

శ్రీశ్రీశ్రీ దుర్గా మల్లేశ్వరి అమ్మవారికి సుమారు కేజీ వెండి పళ్ళెమును కౌన్సిలర్ చింతకాయల పద్మావతి గారి చేతుల మీదుగా కేదారశెట్టి గురుమూర్తి గారి కుమారుడు కేదారశెట్టి సురేష్ దంపతులు అమ్మవారి ఆలయానికి అందజేశారు. ముందుగా ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం కేదారశెట్టి సురేష్ దంపతులను దుశ్శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అలయ ఉత్సవ కమిటీ సభ్యులు జంపన నాగేంద్ర రాజు, జాలమూరి రాజ్ కుమార్, మార్కెట్ రాజా తదితరులు పాల్గొన్నారు.